# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 262 గురువారం 11 ఏప్రిల్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# బీజేపీతోనే పోటీ

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేశం
- భేటీకి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరు
- ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- ఈ నెల 21న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి గెలిపిస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- రంజాన్ తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్న రాజగోపాల్ రెడ్డి
- భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్ఎస్ లేనే లేదని వ్యాఖ్య
- తమకు బీజేపీతోనే పోటీ అన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్

జూబ్లీహిల్స్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ నెల 21న నామినేషన్ దాఖలు చేయనున్నారు. అదే రోజున సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉండనుంది. ఆ తర్వాత మే మొదటి వారంలో మరో బహిరంగ సభను నిర్వహిస్తారు. ఈ సభకు ప్రియాంకగాంధీ హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని మునుగోడు ఎమ్మెల్యే -మిగతా3లో




# రాముడితో మనకు పంచాయితీ లేదు..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- రైతులకు ఇచ్చిన ఒక్క హామీలను కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదు
- రైతులకు రుణమాఫీ దిక్కులేదు
- ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రేవంత్ మాట్లాడటం లేదు
- రేవంత్ రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా

హైదరాబాద్

కొంత మంది నాయకులు వెళ్లినా పార్టీకి నష్టం లేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. ప్రజలు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్షం బాధ్యతను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీలను కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ దిక్కులేదని -మిగతా3లో



# దూకుడు పెంచిన బీజేపీ..

- తగ్గేదేలే అంటున్న ఆ ముగ్గురు..!
- గ్రేటర్ యవనికపై విభిన్న దృశ్యం!
- కమల వికాసం..గులాబీ విలాపం..హస్త లాఘవం ..
- రాజధానిలో రసవత్తరంగా లోక్‌సభ ఎన్నికల సమరం
- ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు

హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు ఎంపీ సీట్లపై కమలం పార్టీ దృష్టి పెట్టింది. ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు చోట్ల బలమైన అభ్యర్థులనే బరిలోకి దింపింది. ముగ్గురు అభ్యర్థులు అప్పుడే విస్తృతంగా తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రచారంలో ముందంజలో ఉంది. ముగ్గురు అభ్యర్థులు ఇప్పటికే ఒకసారి సెగ్మెంట్‌ను చుట్టేశారు. ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడం, పర్యటనలు, సమావేశాలు, మార్నింగ్, -మిగతా3లో

# ఈడీ చేతుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. ఈడీకి ఫిర్యాదు
- ఈ కేసులో పీఎంఎల్‌ఏ చట్టం కింద కేసు నమోదు చేయాలి
- ప్రముఖ వ్యాపారుల ఫోన్‌లు ట్యాప్ చేసి వారిని బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా కోట్లు వసూలు చేశారు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను ఇప్పటివరకు విచారించలేదు
- ఈడీ కేసు నమోదు చేసి విచారిస్తే అసలు నిందితులు బయటికి వస్తారు
- రాజకీయ నాయకులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసిన కేసులో పోలీసులు ఇప్పటికే ముమ్మర దర్యాప్తు



హైదరాబాద్


తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణాన్ని విచారించాలని హైకోర్టు న్యాయవాది సురేష్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని కోరారు. ఈ మేరకు బుధవారం(ఏప్రిల్ 10) ఆయన ఈడీకి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో పీఎంఎల్‌ఏ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ప్రముఖ వ్యాపారుల ఫోన్‌లు ట్యాప్ చేసి వారిని బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా కోట్లు వసూలు చేశారని, ఈ డబ్బును పోలీసు వాహనాల్లో ఎన్నికల కోసం తరలించారని -మిగతా3లో





# రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్!

- ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హెూర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి
- కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల
- ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి
- అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదు



# ఘోర ప్రమాదం..

- గాల్లో పల్టీలు కొట్టిన కారు..
- అయిదుగురి మృతి
- విరుధ్ నగర్-మధురై జాతీయ రహదారిపై అతివేగంతో దూసుకొచ్చిన ఎస్‌యూవీ కారు
- నెమ్మదిగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి అదుపుతప్పి ఎడమ వైపున్న డివైడర్‌ను ఢీకొట్టి గాల్లో పల్టీలు

# కవిత పిటిషన్‌కు రిప్లై అవసరం లేదు



- సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టులో సవాల్
- పిటిషన్‌పై విచారణ మొదలుకాగానే సీబీఐ రిప్లై తమకు అందలేదని కోర్టుకు తెలిపారు కవిత తరపు లాయర్.
- తాము కవితను ప్రశ్నించామని, కాబట్టే కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదు
- భవిష్యత్తులో జరిగే విచారణకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి

ఢిల్లీ

లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన తనను సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ ఢిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌కు సంబంధించి సీబీఐ నుంచి తమకు కౌంటర్ రిప్లై అందలేదని కవిత తరపు న్యాయవాది జడ్జి కావేరీ బవేజా దృష్టికి తీసుకెళ్లగా.. ఆ అవసరం లేదంటూ సీబీఐ బదులిచ్చింది. పిటిషన్‌పై విచారణ మొదలుకాగానే సీబీఐ రిప్లై తమకు అందలేదని కోర్టుకు తెలిపారు కవిత తరపు లాయర్. అయితే శనివారమే(ఏప్రిల్ 6వ తేదీన) తాము కవితను ప్రశ్నించామని, కాబట్టే కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. అయితే.. భవిష్యత్తులో జరిగే విచారణకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని జడ్జి కావేరీ ఈ సందర్భంగా సీబీఐని ఆదేశించారు. మరోవైపు సీబీఐ రిప్లై ఇవ్వలేదన్న అంశంపై వాదనలు వినిపిస్తామంటూ కవిత తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో.. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ -మిగతా3లో

# సుప్రీం కోర్టులోనూ.. సీఎం కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ



**ఢిల్లీ :** మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. వచ్చే వారం వరకు జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహార్ జైలులో (రిమాండ్ ఖైదీగా) కొనసాగనున్నారు. కేజ్రీవాల్ తన అరెస్ట్ అక్రమమని, ఈడీ అరెస్ట్‌ను రద్దు చేయాలని నిన్న ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. అయితే ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

**'చూస్తాం, పరిశీలిస్తాం'**

ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తిరస్కరించారు. కేజ్రీవాల్ తరఫు న్యాయవాది, సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ బుధవారం ఉదయం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ముందు తన క్లయింట్ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అందుకు ఈరోజు విచారణకు అనుమతిస్తారో లేదో చెప్పేందుకు ప్రధాన న్యాయమూర్తి నిరాకరించారు. అందుకు 'చూస్తాం, పరిశీలిస్తాం' అని చెప్పారు.

**అప్పటి వరకు తీహార్ జైల్లోనే**

కాగా, కేజ్రీవాల్ అప్పీల్‌పై అత్యవసర విచారణ కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయదని తెలుస్తోంది. సుప్రీంకోర్టు క్యాలెండర్ ప్రకారం..గురువారం ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా కోర్టు కార్యకలాపాలు జరగవు. శుక్రవారం స్థానిక సెలవుదినం, ఆపై వారం ముగుస్తుంది. సోమవారం తిరిగి సుప్రీం కోర్టు కార్యకలాపాలు పున: ప్రారంభం అవుతాయి. అప్పటి వరకు తీహార్ జైల్లో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ కొనసాగనుంది.


మీరు ముఖ్యమంత్రి అయితే ..

నిన్న ఢిల్లీ హైకోర్టు 'కేజ్రీవాల్ అరెస్ట్‌కు ఈడీ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. కేజ్రీవాల్ అరెస్ట్, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని వ్యాఖ్యానించింది. సీఎంకు ఒక న్యాయం, సామాన్యులకు మరొక న్యాయం ఉండదు. సీఎం అయినంత మాత్రాన ప్రత్యేక హుక్కులేమీ ఉండవు. విచారణ ఎలా సాగాలో నిందితుడు చెప్పనవసరం లేదంటూ' కీలక వ్యాఖ్యలు చేసింది.

**తీహార్ జైలు నుంచి సీఎం కేజ్రీవాల్ మరో సందేశం**

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తీహార్ జైలు నుంచి మరో సందేశం ఇచ్చారు. కేజ్రీవాల్ సలహా మేరకు ఏప్రిల్ 14 న రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 'సంవిధాన్ బచావో.. తనషాహీ హటావో దివస్' ను పాటించనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది . అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆప్ నాయకులు, కార్యకర్తలు 'నియంతృత్వాన్ని' వ్యతిరేకిస్తామని, రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేయాలని సీఎం కేజ్రీవాల్ ఆదేశించినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. 'నియంతృత్వాన్ని' ఎదుర్కొనేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని కేజ్రీవాల్ సూచించారని అన్నారు. దీంతో పాటు ఢిల్లీ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురుకాకుండా పని చేయాలని ఆప్ ఎమ్మెల్యేలు, వాలంటీర్లను కేజ్రీవాల్ కోరినట్లు ఆ పార్టీ ఎంపీ గోపాల్ రాయ్ అన్నారు. రాయ్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం సతీమణి సునీతా కేజ్రీవాల్‌ను మంగళవారం తీహార్ జైలులో కలిశారని చెప్పారు. సునీతా కేజ్రీవాల్‌తో పాటు పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఎంపీ సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్న పార్టీ సమావేశంలో ఆయన సందేశాన్ని అందించారని పేర్కొన్నారు.

# మేమేం గుడ్డివాళ్లం కాదు..



**ఢిల్లీ :** కోర్టు ధిక్కరణ కేసులో పతంజలి ఆయుర్వేద నిర్వాహకులు బాబా రాందేవ్, బాలకృష్ణపై సుప్రీం కోర్టు మరోసారి మండిపడింది. తామేం అంధులం కాదని, ఈ కేసులో ఉదారంగా ఉండాలని అనుకోవడం లేదంటూ ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ క్రమంలో క్షమాపణలు తెలియజేస్తూ పతంజలి నిర్వాహకులిద్దరూ దాఖలు చేసిన అఫిడవిట్లను సైతం కోర్టు బుధవారం తిరస్కరించింది. అంతేకాదు.. తప్పుడు ప్రకటన విషయంలో నిర్లక్ష్యం వహించిన ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంపైనా సర్వోన్నత న్యాయస్థానం మండిపడింది. "వాళ్లు ఏదో పేపర్ మీద మొక్కుబడిగా క్షమాపణలు రాసి మాకు ఇచ్చారు. ఆ క్షమాపణల్ని మేం తిరస్కరిస్తున్నాం. పైగా ఉద్దేశపూర్వక ఉల్లంఘనలుగానే పరిగణిస్తాం" అని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఏ అమానుల్లాతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేకాదు.. 'ఈ వ్యవహారం కోర్టులో నడుస్తోంది. నిర్ణీత సమయంలోపు మాకు అఫిడవిట్లు పంపాలన్న ధ్యాసే వాళ్లకు లేనట్లు ఉంది. పైగా రాం దేవ్, బాలకృష్ణలు తమ క్షమాపణలను ముందుగా మీడియాకు తెలియజేశారు. వాళ్లు పబ్లిసిటీనే నమ్ముకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**అది చిన్న తప్పా?**

ఆ సమయంలో పతంజలి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అఫిడవిట్లలో లోపం ఉందని ధర్మాసనానికి వివరించబోయారు. అయితే 'లోపం' అనే మాట చాలా చిన్నదంటూ ధర్మాసనం రోహత్గీకి బదులిచ్చింది. కోర్టు ఆదేశాలు ఇచ్చాక కూడా తప్పులు చేయడం ఏంటని మండిపడింది. ఈ కేసులో తాము ఉదారంగా ఉండాలని అనుకోవట్లేదని బెంచ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. అదే సమయంలో ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగం తీరును సుప్రీం కోర్టు తప్పుబట్టింది. " ఈ వ్యవహారంలో ఉత్తరాఖండ్ అధికారులు ఏం చేయలేదు. లైసెన్సింగ్ ఇన్‌స్పెక్టర్లు ఎందుకు సక్రమంగా పని చేయలేదు?. ఆ ముగ్గురు అధికారుల్ని ఒకేసారి సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉంది" అని బెంచ్ అభిప్రాయపడింది. ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకోబోమని, బాధ్యుల్ని చీల్చిచెండాడి తీరతామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో కోర్టుకు హాజరు కాకుండా రాందేవ్, బాలకృష్ణ విదేశాలకు వెళ్లే ప్రయత్నాలు చేశారని, ఈ కేసులో ఏప్రిల్ 16వ తేదీన ఆదేశాలు జారీ చేస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేస్తూ విచారణ వాయిదా వేసింది.

**ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంపై ఫైర్**

పతంజలి ఆయుర్వేద ఔషధాలకు సంబంధించి తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో ఉత్తరాఖండ్ డ్రగ్స్ లైసెన్సింగ్ అథారిటీపై సుప్రీం కోర్టు మండిపింది. "తప్పుడు ప్రకటన విషయంలో.. 2021లోనే కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ ఉత్తరాఖండ్ లైసెన్సింగ్ అథారిటీకి లేఖ రాసింది. దానికి బదులుగా లైసెన్సింగ్ అథారిటీకి సదరు కంపెనీ బదులిచ్చింది. అయినప్పటికీ అథారిటీ కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టింది అని కోర్టు పేర్కొంది. ఇలా ఆరుసార్లు జరిగినా ఉత్తరాఖండ్ అధికార యంత్రాగం మౌనంగా ఉండిపోయిందని, పైగా కేంద్రం లేఖలు రాసినా ఎలాంటి నివేదిక రూపొందించలేదని కోర్టు గుర్తు చేసింది. కాబట్టే, ఆ అధికారుల్ని సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఆ సమయంలో కోర్టుకు హాజరైన ఉత్తరాఖండ్ ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ మిథిలేష్ కుమార్ రెండు చేతులు జోడించి ధర్మాసనం ఎదుట క్షమాపణలు చెప్పారు. తాను 2023లో బాధ్యతలు స్వీకరించానని, అంతకుముందే ఇది జరిగిందని, తనను వదిలేయాలంటూ ఆయన కోర్టుకు వివరించారు. అయితే కోర్టు మాత్రం కనికరించలేదు. ఆ మందులు తీసుకున్న అమాయకుల పరిస్థితి ఏంటంటూ కోర్టు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సమయంలో చర్యలు తీసుకుంటామని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలపగా.. చర్యలు ఇప్పుడు తీసుకున్నారా? అంటూ జస్టిస్ హిమా కోహ్లీ పెదవి విరిచారు. దీంతో క్షమాపణలు తెలిపిన ఆయన.. కఠిన తీసుకుంటామంటూ కోర్టుకు స్పష్టం చేశారు.

**ఎట్టకేలకు అఫిడవిట్లు..**

ఇదిలా ఉంటే.. పతంజలి నుంచి తప్పుడు ప్రకటన వ్యవహారంలో సుప్రీం కోర్టు గతంలోనే ఈ ఇద్దరు నిర్వాహకుల్ని హెచ్చరించింది. దీంతో.. చట్టం, వాణిజ్య ప్రకటనలు, మార్కెట్ నిబంధనలను ఇకపై ఉల్లంఘించబోమంటూ సర్వోన్నత న్యాయస్థానానికి గత ఏడాది నవంబరు 21న పతంజలి తరఫున వీరు ప్రమాణ పత్రం సమర్పించారు. అయినప్పటికీ ఆ హామీలను పాటించకపోవడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం గత వారం వారిద్దరిపై కోర్టు ధిక్కారం కింద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదంటూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణ బేషరతుగా క్షమాపణలు తెలిపారు. ప్రమాణ పత్రం ఉల్లంఘనలపై చిత్తశుద్ధితో విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోసారి ఈ పొరపాటును పునరావృతం కానివ్వబోమని వాగ్దానం చేశారు. దీనికిగాను వారిద్దరూ విడివిడిగా మంగళవారం సాయంత్రం అఫిడవిట్లు దాఖలు చేశారు. అదే సమయంలో.. ప్రజలను తప్పుదోవ పట్టించే పతంజలి ప్రకటనల కేసులో కేంద్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అల్లోపతి ఔషధాల ప్రభావశీలతను తక్కువ చేసినందుకుగానూ పతంజలి ఆయుర్వేద సంస్థ తీరును ఆ అఫిడవిట్‌లో కేంద్రం తప్పుబట్టింది. పైగా కరోనాను తగ్గిస్తుందంటూ కరోనిల్ పేరిట పతంజలి చేసిన ప్రచారంపై సంస్థను అప్పట్లోనే హెచ్చరించినట్లు వెల్లడించింది. అయితే ఈ నివేదికపైనా సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు ఇస్తూ వచ్చింది. ఈ ప్రకటనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కిందటి ఏడాది ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కోర్టులో కేసు వేసింది. ఆ ప్రకటనలు డాక్టర్లను కించపరిచేలా ఉన్నాయంటూ పేర్కొంది. ఈ పిటీషన్ పైనే ధర్మాసనం విచారణ జరిపింది.

**గత విచారణల్లో..**

ఆధునిక అలోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా..నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని సుప్రీం కోర్టు గత విచారణల్లో ఆదేశించింది. ఆ సమయంలో ఆ ఆయుర్వేద సంస్థ చేస్తున్న అసత్య ప్రచారాన్ని అడ్డుకునే మార్గాన్ని కనిపెట్టాల్సిందిగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ క్రమంలోనే కేంద్రం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపైనా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కళ్లు మూసుకుని ఉందంటూ కేంద్రంపై మండిపడింది సర్వోన్నత న్యాయస్థానం.

## 24 గంటల్లో శశిథరూర్ నాకు క్షమాపణ చెప్పాల్సిందే



**తిరువనంతపురం :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేరళ రాజకీయం వేడెక్కుతుంది. తిరువనంతపురం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్.. అదే స్థానం నుంచి బరిలోకి దిగుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ అభ్యర్థి శశిథరూర్‌కు లీగల్ నోటీసులు పంపారు. శశిథరూర్ తనకు భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే చట్టపర్యమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేరళకు మలయాళ మీడియా సంస్థ న్యూస్24 ఇంటర్వ్యూలో శశిథరూర్.. రాజీవ్ చంద్రశేఖర్ గురించి మాట్లాడారు. ఏప్రిల్ 6న సదరు టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో రాజీవ్ చంద్రశేఖర్ ఓటర్లను, ఓ వర్గానికి చెందిన మత పెద్దలకు డబ్బులు ఇచ్చి ప్రలోభాలకు గురిచేస్తున్నారనే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై రాజీవ్ చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తరుపున లాయర్ ద్వారా శశిథరూర్‌కు లీగల్ నోటీసులు అందించారు.

నేనే షాకయ్యా


తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తన గురించి అసత్య ప్రచారం చేస్తున్నారని, ఓటర్లకు డబ్బులిస్తూ ప్రలోభ పెడుతున్నారంటూ నిరాధారమైన ఆరోపణలు చేశారు. ఆ వ్యాఖ్యలు నన్ను షాక్‌కి గురి చేశాయని ఆ నోటీసుల్లో రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.

## దేశ విభజన కోరుకున్న వారితో చేతులు కలిపింది ఎవరో చరిత్రకు తెలుసు



లోక్ సభ ఎన్నికల ముంగిట బీజేపీ, కాంగ్రెస్ మధ్య విమర్శల దాడి తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. ఇటీవల కాంగ్రెస్ న్యాయ్ పత్ర్ పేరుతో మేనిఫెస్టో ప్రకటించగా, ఆ మేనిఫెస్టో చూస్తే ముస్లిం లీగ్ గుర్తొస్తోందంటూ ప్రధాని మోదీ విమర్శలకు శ్రీకారం చుట్టారు. ఈ విమర్శలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. నాడు దేశ విభజన కోరుకున్న వారితో చేతులు కలిపింది ఎవరో చరిత్రకు తెలుసని ఎత్తిపొడిచారు. రాజకీయ వేదికలపై అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన చరిత్ర చెప్పే సాక్ష్యాలు మారిపోవని స్పష్టం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బ్రిటీష్ వారికి మద్దతిచ్చింది ఎవరు? దేశ జైళ్లన్నీ కాంగ్రెస్ వారితో నిండిన వేళ, దేశ విభజన చేసిన వారితో రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడిపింది ఎవరు? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. "ఈసారి ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోరాటం. ఒకవైపు ఎప్పుడూ దేశ ఐక్యతను కోరుకునే కాంగ్రెస్... మరోవైపు ఎప్పుడూ దేశ విభజనకు ప్రయత్నించే శక్తులు ఉన్నాయి" అని రాహుల్ గాంధీ అభివర్ణించారు.

## ఘోర ప్రమాదం..



**చెన్నై:** తమిళనాడులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మధురై సమీపంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. విరుధ్ నగర్-మధురై జాతీయ రహదారిపై అతివేగంతో దూసుకొచ్చిన ఎస్‌యూవీ కారు తొలుత నెమ్మదిగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి అదుపుతప్పింది. అనంతరం ఎడమ వైపున్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టి గాల్లో పలుమార్లు పల్టీలు కొట్టింది. దెబ్బకు ఏకారు కంగా నాలుగు లేన్ల హైవేకు అవతలి వైపు సర్వీస్ లైన్‌లో ఎగిరిపడింది. ప్రమాద దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. ప్రమాదం దాటికి సంఘటనా స్థలంలో భారీగా దుమ్ము పేరుకుపోయింది. ఈ ఘటనలో అయిదుగురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వీరిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరంతా మధురైలోని విల్లుపురానికి చెందినవారుగా గుర్తించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్..!





రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు.ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికేషన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

## ఎన్నికల్లో గెలుపుపై చిలుక జోస్యం.. ఇద్దరి అరెస్ట్



**చెన్నై:** దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్నికల ఫీవర్‌ను క్యాష్ చేసుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూనే ఉన్నారు. తమిళనాడులోని కడలూరు నియోజకవర్గంలో చిలుక జోస్యం చెప్పే సెల్వరాజ్ కూడా ఎన్నికల పేరు చెప్పుకుని ఎంతో కొంత వ్యాపారం పెంచుకుందామని చూశాడు. అయితే అతడ ప్లాన్ బెడిసి కొట్టింది. కడలూరు నియోజకవర్గం?లో పీఎంకే పార్టీ అభ్యర్థి తంగర్ బచ్చన్ గెలవబోతున్నాడని తన వద్ద ఉండే చిలుకతో జోస్యం చెప్పించాడు. సెల్వరాజ్ పంజరం తలుపు తెరవగానే చిలుక వచ్చి అక్కడున్న దేవుడి ఫొటోల్లో నుంచి ఒక ఫొటో తీసింది. అది పీఎంకే అభ్యర్థికి ఇష్టమైన దేవుడి ఫొటో కావడంతో ఈ ఎన్నికల్లో కడలూరు నుంచి ఆయనే గెలువబోతున్నాడని సెల్వరాజ్ ప్రకటించాడు. దీంతో ఎగిరి గంతేసిన అభ్యర్థి తంగర్ బచ్చన్ చిలుకకు సంతోషంతో అరటిపండు తినిపించాడు. ఈ వీడియో సోషల్ మీడియలో వైరల్‌గా మారింది. ఇంకేముంది పోలీసులు రంగ ప్రవేశం చేసి చిలుక జోస్యం చెబుతున్న సెల్వరాజ్, అతడి తమ్ముడిని అరెస్టు చేశారు. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ చట్టం సెక్షన్ 4 కింద ఇద్దరిని అరెస్టు చేసి కొద్దిసేపు జైలులో ఉంచి తర్వాత బెయిల్‌పై విడుదల చేశారు.

## సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వానికి షాక్.. మంత్రి రాజీనామా



మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆప్ నుంచి బయటకు వెళ్తూ ఆ పార్టీపై, సీఎం కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా స్థాపించిన ఆమ్ ఆద్మీ 'అవినీతిలో పాలుపంచుకున్న' పార్టీగా పతనమైందని అన్నారు. 'అవినీతిపై పోరాటంలో బలమైన సందేశాన్ని చూసిన తర్వాత నేను ఆప్‌లో చేరాను. నేడు, పార్టీ అవినీతి కార్యకలాపాల మధ్యలో కూరుకుపోయింది. అందుకే నేను వైదొలగాలని నిర్ణయించుకున్నాను' అని గిరిజన శాఖ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తెలిపారు. మద్యం పాలసీ కేసులో సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలో జైలు శిక్షను అనుభవిస్తున్నారు. తాజాగా, ఆ పార్టీకి రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామాతో రానున్న రోజుల్లో ఆ పార్టీలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని రాజకీయ పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ఈడీ చేతుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు

-మొదటి పేజి తరువాయి

నిందితులే ఒప్పుకున్న విషయాన్ని ఆయన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను ఇప్పటివరకు విచారించలేదని, ఈడీ కేసు నమోదు చేసి విచారిస్తే అసలు నిందితులు బయటికి వస్తారని ఫిర్యాదులో తెలిపారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసిన కేసులో పోలీసులు ఇప్పటికే ముమ్మర దర్యాప్తు జరుపుతున్నారు. అప్పట్లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో కీలక పాత్ర వహించిన పలువురు పోలీసు ఉన్నతాధికారులను ఈ కేసులో ఇప్పటికే అరెస్టు చేసి విచారిస్తున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసు: రాధాకిషన్‌రావు రిమాండ్ పొడిగింపు**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రోజుకో ట్విస్ట్ చోటుచేసుకుంటోంది. తాజాగా ఈ కేసు వ్యవహారంలో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. ఈ క్రమంలో ఏప్రిల్ 12 వరకు రిమాండ్ విధించిన అనంతరం ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్‌రావుకు సంబంధించి వారం రోజుల కస్టడీ నేటితో ముగియడంతో పోలీసులు ఆయన్ను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇక, విచారణ సందర్భంగా తనను జైలులో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని రాధాకిషన్‌రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జైలు సూపరింటెండెంట్‌ను సైతం కలవనీయడం లేదని తెలిపారు. దీంతో, పోలీసులను న్యాయమూర్తి పిలిపించి ప్రశ్నించారు. లైబ్రరీలోకి అనుమతించడంతో పాటు సూపరింటెండెంట్‌ను కలిసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, న్యాయస్థానం ఈ నెల 12 వరకు రిమాండ్‌ను పొడిగిస్తున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ కేసుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫుల్ ఫోకస్ పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కోసం స్పెషల్ పీపీను ప్రభుత్వం నియమించనుంది. పోలీసులు నెల రోజులుగా ఫోన్ టాపింగ్ కేసు విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు అధికారులను అరెస్టు చేశారు. మాజీ డీసీపీ రాధా కిషన్ రావు, మాజీ అడిషనల్ ఎస్పీలు భుజంగరావు తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావులు అరెస్టు అయిన విషయం తెలిసిందే. హై ప్రొఫైల్ కేసు కావడంతో ప్రత్యేక పీపీని నియమించాలని నిర్ణయించినట్లు సమాచారం.



# కవిత పిటిషన్‌కు రిప్లై అవసరం లేదు

-మొదటి పేజి తరువాయి

ఈనెల 26కు వాయిదా వేసింది కోర్టు.

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో కోర్టు కవితను తీహార్ జైల్లోనే విచారించేందుకు సీబీఐకు ఏప్రిల్ 5వ తేదీన ప్రత్యేక న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అయితే.. తన వాదన వినకుండానే సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని ఆమె సవాల్ చేశారు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరడంతో.. గడువు ఇస్తూ పిటిషన్‌పై విచారణ ఇవాళ్టికి వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. లిక్కర్ కేసులో మార్చి 15వ తేదీన అరెస్టైన కవిత.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఒక వ్యక్తిని ప్రశ్నించాలంటే కోర్టు అనుమతి అవసరం. అలా తీహార్ జైల్లో ఉన్న కవితను కోర్టు అనుమతితో సీబీఐ బృందం ప్రశ్నించాలనుకుంది. ఇప్పటికే.. శనివారం తీహార్ జైలుకు వెళ్లిన దర్యాప్తు సంస్థ అధికారులు కవితను ప్రశ్నించారు.

**కవిత రాసిన బహిరంగ లేఖ పూర్తి పాఠం**

'నా తరఫున మాట్లాడేందుకు విలువైన కోర్టు సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఈ కేసులో చెబుతున్న అంశాల్లో నా ప్రమేయం లేదు, ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలను నేను పొందలేదు. ఇందులో నేను కేవలం బాధితురాలిని మాత్రమే. రెండున్నరేళ్లుగా ఈ కేసులో ఈడీ, సీబీఐ విచారణ జరుగుతున్న విషయాన్ని యావత్తు దేశం గమనిస్తోంది, పైగా ఈ కేసు సాంతం.. మీడియా ట్రయల్‌గా మారిపోయింది. నేను రాజకీయాల్లో ఉండడం వల్ల నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. అదే కారణంగా ఈ కేసులో బాధితురాలిని అయ్యాను. ఇది నా వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర. ఒక మహిళగా నాకు కొన్ని విషయాల్లో ప్రైవసీ ఉంది. అయినా దర్యాప్తు సంస్థలిచ్చిన లీకులతో నా మొబైల్ ఫోన్ నంబరును మీడియాలో ప్రదర్శించారు. ఇది నాకున్న గోప్యత హక్కును దెబ్బతీసింది. నేను దర్యాప్తుకు సహకరిస్తూనే ఉన్నాను. నాలుగుసార్లు విచారణకు హాజరయ్యాను. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. నా బ్యాంకు ఖాతాలు, అక్కౌంట్లు, వ్యాపార వివరాలు అందించాను. అయినా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. నా మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశానని ఆరోపిస్తున్నారు. వాటిని దర్యాప్తు సంస్థలకే ఇచ్చాను. ఈ కేసులో రెండున్నరేళ్లుగా ఈడీ, సీబీఐ అనేక సోదాలు జరిపాయి. అనేకమందిని వేధించాయి. ఒత్తిడికి గురి చేశాయి, బెదిరించాయి, అరెస్టు చేశాయి. తమకు అనుకూలంగా కొంతమంది నుంచి వాంగ్మూలాలను సేకరించాయి. ఈ కేసు పూర్తిగా వారు తయారు చేయించుకున్న సాక్ష్యాల మీదనే నడుస్తోంది. ఈ కేసులో దర్యాప్తు సంస్థలు ఆరరోపిస్తున్న డబ్బు జాడ ఎక్కడా లేదు. డబ్బే లేనప్పుడు, అవినీతికి ఆధారాలు లేనప్పుడు కేసును ఎందుకు పక్కకు పడేయవద్దని జస్టిస్ సంజయ్ ఖన్నా కూడా వ్యాఖ్యానించారు. నేను సాక్ష్యాలను తారుమారు చేస్తున్నానని ఈడీ ఆరోపిస్తోంది. వాళ్ల ఆరోపణే నిజమని భావిస్తే.. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నన్ను ఎందుకు అరెస్టు చేయలేదు ?



రెండున్నరేళ్ల విఫల విచారణ తర్వాత ఆధారాలు లేకుండా, కేవలం వాంగ్మూలాల ఆధారంగా, లోక్‌సభ ఎన్నికల ముందు మార్చి 15న ఈడీ నన్ను అరెస్టు చేసింది. అది కూడా అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టులో చెప్పిన తర్వాత ఈడీ అరెస్టు చేసింది. మన దేశంలో 95 శాతం ఈడీ, సీబీఐ కేసులు ప్రతిపక్షాల నేతల మీదనే ఉన్నాయి. నిందితులు ఎవరైనా బీజేపీలో చేరగానే దర్యాప్తు నిలిచిపోతోంది. పార్లమెంటు సాక్షిగా బీజేపీ నాయకులు.. 'నోరు మూసుకొని ఉండండి.. లేదంటే ఈడీని పంపిస్తాం' అని ప్రతిపక్షాలను బహిరంగంగా హెచ్చరిస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షాలు న్యాయం కోసం కోర్టుల వైపు నమ్మకంతో ఎదురు చూస్తున్నాయి. నేను ఇప్పటివరకు దర్యాప్తుకు పూర్తి స్థాయిలో సహకరించాను. ఇక మీదట కూడా సహకరిస్తా. నాకు కోర్టు బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నా కొడుకు మైనర్, బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. తల్లిగా కొడుకు బాధ్యత ఎంత ముఖ్యమైనదో చదువుకున్న అమ్మగా నాకు తెలుసు. ఇది నా కొడుకుకు జీవితంలో అత్యంత కీలకమైన సమయం. నేను దగ్గర లేకపోవడం నా కొడుకుపై కచ్చితంగా ప్రభావం చూపుతుందని భయపడుతున్నాను. ఇప్పటికైనా నా వినతిని పరిశీలించి నాకు బెయిల్ ఇస్తారని కోరుకుంటున్నాను'.

# దూకుడు పెంచిన బీజేపీ..

-మొదటి పేజి తరువాయి

ఈవినింగ్ వాక్‌లు, బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**సికింద్రాబాద్‌లో అభివృద్ధిని వివరిస్తూ..**

సికింద్రాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని అని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఓటర్లను కలుసుకుని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. రెండోసారి పోటీ చేస్తుండడంతో ఆయనకు ఈ నియోజకవర్గంపై పట్టు ఉంది. దీనికి తోడు తన అసెంబ్లీ నియోజకవర్గమైన అంబర్‌పేట కూడా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కలుస్తుండడంతో ఆయనకు ఉన్న పరిచయాలను వినియోగించుకుంటున్నారు.

**మల్కాజిగిరిలో ఈటల జోరు..**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో టికెట్ కేటాయించినప్పటీ నుంచి అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, స్థానిక సంఘాలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట ఎక్కువగా కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. మరోవైపు ప్రచారం నిర్వహిస్తూనే ఇఫ్తార్ విందుల్లో సైతం పాల్గొంటూ ఓటర్లను ఆకర్శిస్తున్నారు. ఈసారి ఎంపీగా గెలువాలనే లక్ష్యంతో ఈటల రాజేందర్ ఆయన కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు.

**హైదరాబాద్‌లో హల్‌చల్..**

మొదటి జాబితాలోనే బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన మాధవీ లత హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తన ప్రచార జోరును పెంచారు. అప్పటికే ఆమె గత కొంతకాలంగా లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలో పలు సేవా, ఆరోగ్య, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ నియోజకవర్గంలో పట్టు సాధించింది. ఈ నేపథ్యంలో ఆమెను బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసి ప్రకటించారు. ఇక అప్పటినుంచి చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, చార్మినార్, గోషామహల్ కార్వాన్, మలక్‌పేట నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తున్నారు. మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులను ఆమె కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మజ్లిస్ హయాంలో అభివృద్ధి లేదని, పేద ముస్లింలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆమె ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పాతబస్తీలో జరిగే ఇఫ్తార్ కార్యక్రమాల్లో కూడా పాల్గొంటున్నారు. గతంలో కంటే ఈ సారి హైదరాబాద్‌లో బీజేపీ, మజ్లిస్ మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

**డీలా పడ్డ గులాబీ**

ఇక పదేళ్లపాటు ఓ వెలుగు వెలిగిన గులాబీ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం, పార్టీ దళపతి కాలు విరగడం, ఎమ్మెల్సీ కవిత అరెస్టు, ఫోన్‌ట్యాపింగ్‌లు రేపుతున్న దుమారం తదితరమైనవి ఆ పార్టీని కోలుకోలేకుండా చేస్తున్నాయి. ప్రతిపక్షాల చర్యల్ని కేటీఆర్ ఎంతగా తిప్పికొడుతున్నా, అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నా పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం తగ్గలేదు. పార్టీ అభ్యర్థులను ఎంతో ముందస్తుగా ప్రకటించిన చరిత్ర ఉన్న ఆ పార్టీ ప్రస్తుతం అభ్యర్థుల కోసం వెతుక్కునే దుస్థితి ఎదురైంది. పిలిచి టిక్కెట్టిస్తామన్నా ముందుకొచ్చేవారు లేకుండా పోయారు. పైసలు.. ప్రచారం అన్నీ చూసుకుంటామన్నా పోటీచేసేందుకు గతంలో మాదిరి పోటీ లేదని పార్టీ నేతలే అంటున్నారు. సికింద్రాబాద్‌లో పోటీ చేసేందుకు తలసాని శ్రీనివాస్‌యాదవ్ ససేమిరా అనడంతో పద్మారావును కూర్చోబెట్టి ఒప్పించాల్సి వచ్చింది. చేవెళ్లలో రంజిత్ రెడ్డి బీఆర్ఎస్‌కు చేయిచ్చి కాంగ్రెస్ పంచన చేరారు. దాంతో అక్కడ కాసాని జ్ఞానేశ్వర్‌ను దింపారు. మల్కాజిగిరిలోనూ ఉన్నవారిలో రాగిడి లక్ష్మారెడ్డికి ఇచ్చారు. అక్కడ పోటీ చేసేందుకు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖరరెడ్డి వెనుకడుగు వేశారు. హైదరాబాద్‌పై ఎలాగూ ఆశల్లేవు కనుక ఎవరైనా ఒకటే కావడంతో గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు టిక్కెట్టిచ్చారు. మరోవైపు ఎవరు ఎప్పుడు పార్టీకి గుడ్‌బై చెబుతారో తెలియక, పార్టీ నేతలు గట్టు దాటకుండా చేసేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. ఎలాగోలా అభ్యర్థుల్ని ప్రకటించినా ప్రచారంలో జోష్ లేదు. ఎవరూ పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేరు. కేవలం అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్టీ క్యాడర్‌తో సమావేశాలు తప్ప ప్రజల ముందుకెళ్లింది లేదు. ఇక మిగిలిన సమయంలోనైనా పుంజుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

**'ఆకర్ష్ పై' కాంగ్రెస్ దృష్టి!**

ఇక రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి..విజయోత్సాహంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం కంటే ఎక్కువగా ఇతర పార్టీల నేతలు/అభ్యర్థులను తమవైపు ఆకర్షించడమే పనిగా పెట్టుకుంది. వారిని తమవైపు గుంజితే చాలు.. తమ బలం పెరిగిందని ప్రజలు ఓట్లేస్తారని భావిస్తున్నట్లున్నారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లను చేర్చుకుంటూ ముందుకు సాగుతోంది. మూడు సీట్లు పక్కా కొట్టాల్సిందేనని పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నప్పటికీ ఇంకా ప్రజల మధ్యకు వెళ్లలేదు. సికింద్రాబాద్‌లో దింపిన దానం నాగేందర్‌ను, మల్కాజిగిరిలో నిలబెట్టిన సునీతా మహేందర్‌రెడ్డిని, చేవెళ్లలో రంజిత్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి లాగడం తెలిసిందే. సికింద్రాబాద్ టిక్కెట్‌ను ప్రకటించినప్పటికీ దానం నాగేందర్ విముఖంగా ఉన్నట్లు చెబుతున్నారు. మరోవైపు పార్టీ మారితే చర్యలుండాల్సిందన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు ఇరకాటంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల గెలుపే ఈ ఎన్నికలకూ అక్కరకొస్తుందని, పార్టీలోకి ఎక్కువ మందిని రప్పించడంపై దృష్టి సారించిన పార్టీ.. ప్రజల మధ్యకు వెళ్లడం ఇంకా ప్రారంభించలేదు. చేరికలు, సభలతోనే ఇప్పటివరకు సరిపోయింది. మున్ముందు వైఖరి ఎలా ఉంటుందో చూడాల్సిందే.

## రాముడితో మనకు పంచాయితీ లేదు..



-మొదటి పేజి తరువాయి

విమర్శించారు. ఘట్కేసర్‌లో బుధవారం మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు.

**రేవంత్ బీజేపీలో చేరడం పక్కా**

ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రేవంత్ మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని. మీ పక్కనే ఉన్నాయన్నారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్నింటిని కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం ఖచ్చితంగా బీజేపీలో చేరుతాడని జోస్యం చెప్పారు.

**భద్రాచలానికి బీజేపీ ఒక్క రూపాయైనా ఇచ్చిందా?**

పదేళ్లు దేశాన్ని నడిపిన ప్రధాని మోదీ తెలంగాణకు రూపాయి ఇచ్చింది లేదని విమర్శించారు. సీఎం గుంపు మేస్త్రి అయితే ప్రధాని తాపీ మేస్త్రి అని ఎద్దేవా చేశారు. ఇద్దరు కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. బీజేపీకి రాష్ట్రంపై ప్రేమ ఉంటే.. భద్రాచలం ఆలయానికి ఒక్కరూపాయి అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. అయోధ్యలో ఉన్నది రాముడే, భద్రాచలంలో ఉన్నది కూడా రాముడేనని అన్నారు.

**రాముడితో పంచాయితీ లేదు.. బీజేపీతోనే..**

'శ్రీరాముడు అందరివాడు.. ఆ రాముడితో మనకు పంచాయితీ లేదు.. పంచాయితీ అంతా బీజేపీతోనే. ఈ పదేళ్లలో ఏం చేశారని బీజేపీ వాళ్లను ప్రశ్నిస్తే జైశ్రీరాం అంటారు. రాముడు బీజేపీ పార్టీ మనిషి కాదు.. ఆయన అందరి మనిషి. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని తరిమేయాలన్నారు కేటీఆర్. యాదాద్రిని రాజకీయంగా వాడుకోలేదు. దేవుడు దేవుడే.. ధర్మం ధర్మమే.. రాజకీయం రాజకీయమే. ఎవరు మన కోసం పని చేస్తున్నారో.. ఎవరు దేవుళ్లను అడ్డం పెట్టుకుని బతుకుతున్నారో ప్రజలకు వివరించాలి. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, మతోన్మాదానికి కారణమైన బీజేపీని పాతరేయాలి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నోటితో తియ్యగా మాట్లాడి నొసటితో వెక్కిరిస్తున్న రేవంత్: హరీష్ రావు వ్యాఖ్యలు



**సంగారెడ్డి:** తెలంగాణలో కాంగ్రెస్ 100 రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ అభయ హస్తం అక్కరకు రాని హస్తంలాగా తయ్యారైందని ఎద్దేవా చేశారు. కాగా, హరీష్ రావు బుధవారం సంగారెడ్డిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'ఇటీవల కేసీఆర్ ఎండిపోయిన పంటలను పరిశీలించారు. కేసీఆర్ సిరిసిల్లలో వడ్ల బోనస్ గురించి మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి చెత్త పదజాలంతో ఏవోవో వ్యాఖ్యలు చేశారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక చెడ్డీ గ్యాంగ్ లీడర్‌వా అని ప్రశ్నించారు. ఎలక్షన్స్ ముందు నోటితో తియ్యగా మాట్లాడిన రేవంత్ ఇప్పుడు నొసటితో వెక్కిరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పాల పొంగులాగా ఉంది. రాష్ట్రంలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగిందో అంతే వేగంతో గ్రాఫ్ పడిపోయింది. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఏ ముఖం పెట్టుకుని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓట్లు అడుగుతారు. కాంగ్రెస్ అభయహస్తం అక్కరకురాని హస్తం లాగా తయారయ్యింది. 2004 నుంచి 2019 వరకు మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురుతూనే ఉంది. ఈసారి కూడా మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది' అని వ్యాఖ్యలు చేశారు.

## బీజేపీతోనే పోటీ



-మొదటి పేజి తరువాయి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... రంజాన్ తర్వాత తాము ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్ఎస్ లేనే లేదన్నారు. తమకు ఇక్కడ బీజేపీతోనే పోటీ అని పేర్కొన్నారు. 21న పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. మే మొదటివారంలో పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారని తెలిపారు. ఓవర్ కాన్ఫిడెన్స్‌గా వెళ్లకుండా కలిసికట్టుగా పని చేసి భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు.

## సంపాదకీయం

# గాజాలో ఇజ్రాయెల్ విధ్వంసకాండ

పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో 2023 అక్టోబరు ఏడు నుంచి యూదు దురహంకారులు జరుపుతున్న మారణకాండ, దానికి పాలస్తీనియన్ల ప్రతిఘటనకు ఆరు నెలలు దాటింది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల దన్ను చూసుకొని గాజాలో సాగిస్తున్న హత్యాకాండ, విధ్వంసకాండ ఎప్పుడు, ఎలా ముగుస్తుందో తెలియదు. ఈ దారుణాన్ని నివారించలేని పనికిమాలిన సంస్థగా ఐరాస పేరు తెచ్చుకుంది. ఎన్ని కబుర్లు చెప్పినా ఆచరణకు వచ్చేసరికి న్యాయం వైపు ఎవరు నిలిచారో, అన్యాయం, అక్రమాలను ఎవరు సమర్ధిస్తున్నారో లోకానికి వెల్లడైంది. ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు మద్దతు ఇస్తున్న జర్మనీపై అత్యవసరంగా ఆంక్షలు విధించాలని అంతర్జాతీయ కోర్టులో వామపక్ష నేత డేనియల్ ఓర్టేగా అధ్యక్షుడిగా ఉన్న లాటిన్ అమెరికాలోని నికరాగువా దాఖలు చేసిన పిటిషన్‌పై హేగ్ లోని అంతర్జాతీయ న్యాయస్థానం విచారణ ప్రారంభించింది. మారణకాండకు మద్దతు ఇవ్వటమేగాక పాలస్తీనా నిర్వాసితులకు సాయం చేస్తున్న ఐరాస సంస్థకు జర్మనీ నిధులను నిలిపివేసిందని కూడా నికరాగువా పేర్కొన్నది. తక్షణమే గాజాలో దాడులను విరమించాలని, యుద్ధం, నేరాలకు జవాబుదారీ ఎవరో తేల్చాలని తాజాగా ఐరాస మానవ హక్కుల మండలిలో ఒక తీర్మానాన్ని ప్రవేశ పెడితే ఓటింగ్ నుంచి మన దేశం, మరో పన్నెండు తప్పుకున్నాయి. చైనాతో సహా 28 దేశాలు అనుకూలంగా, అమెరికాతో పాటు మరో ఆరు వ్యతిరేకంగా ఓటు వేశాయి. గాజాలో జరుగుతున్నదేమిటి? తమ మాతృదేశ పునరుద్ధరణ జరగాలన్న పాలస్తీనియన్ల అణచివేత తప్ప మరొకటి కాదు. ఎవరు చేస్తున్నారు? సామ్రాజ్యవాదుల మద్దతుతో వారి చేతిలో పావుగా ఉన్న ఇజ్రాయిల్, అంటే సామ్రాజ్యవాదులే దాడి కారకులు. ఆసుపత్రులు, స్కూళ్లు, నిర్వాసితుల కేంద్రాలు, సహాయ శిబిరాలు, అన్నదానం చేస్తున్నవారు ఎవరు కనిపించినా హతమార్చాలని నెతన్యాహు ఆదేశాలు జారీ చేస్తే ఇజ్రాయిల్ సైనికులు అమలు చేస్తున్నారు. గత ఆరు నెలల్లో 33,175 (ఏప్రిల్ 7వ తేదీ నాటికి) మందిని చంపివేశారు. మరో విధంగా చెప్పాలంటే గాజాలోని ప్రతి 70 మందికి ఒకరిని, రోజుకు 180 మందిని చంపారు. వీరుగాక 75,815 మందిని, రోజుకు 400 మందిని, ప్రతి 30 మందిలో ఒకరిని గాయపరిచారు. విధ్వంసమైన భవనాల గురించి చెప్పనవసరం లేదు. ఇరవై రెండు లక్షల మంది జనాభాలో 19 లక్షల మంది నిరాశ్రయులు కావటం లేదా నెలవులు తప్పారంటే ప్రభావితం కాని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు అమెరికా అన్ని రకాల ఆయుధాలను అందించటమే కాదు, ఎర్ర సముద్రంలోకి తన యుద్ధ నావలను దింపి బాసటగా నిలుస్తున్నది. ఆ ప్రాంత దేశాలు జోక్యం చేసుకోకుండా బెదిరిస్తున్నది. సామ్రాజ్యవాదుల వర్తమాన రక్త చరిత్రలో విస్మరించరాని దుర్మార్గమిది. కొందరు సైనికులు చేసిన దారుణం కాదిది, వ్యవస్థాపూర్వకమైనది. ఎవరికి ఏది నేర్పితే దాన్నే పాటిస్తారు. ఇజ్రాయిల్ రక్షణ దళాల్లో ప్రతి యువకుడు కొంతకాలం విధిగా పని చేయాలి. ఆదేశించిన దుర్మార్గాలను అమలు చేయాలి. తిరస్కరిస్తే ఏం చేస్తారు? ప్రజాస్వామిక హక్కని వదలి వేయరు. విదేశాల్లో ఉన్న ఒక యువ ఇజ్రాయిలీ కమ్యూనిస్టు ఈ దళాల్లో చేరేందుకు తిరస్కరించాడు. గాజా మారణకాండను నిరసిస్తూ జరిగిన ప్రదర్శనల్లో పాల్గొని అరెస్టయ్యాడనే కారణాన్ని చూపి అతని పౌరసత్వాన్ని ఇజ్రాయిల్ ప్రభుత్వం రద్దు చేసింది. దేశంలోకి రావటాన్ని నిషేధించింది. రాజ్య అణచివేత, మిలిటరీ విధానాలను నిరసించాలని, అణచివేతను వ్యతిరేకించాలని సోదర ఇజ్రాయిలీలకు అతను రాసిన లేఖలో పేర్కొన్నాడు. మధ్య ప్రాచ్య సోషలిస్టు ఫెడరేషన్‌లో భాగంగా ఇజ్రాయిల్-పాలస్తీనా సోషలిస్టు ఫెడరేషన్ ఏర్పాటు జరిగినపుడే ఈ ప్రాంతంలోని జనాలందరూ సుఖంగా వుంటారని పేర్కొన్నాడు. గాజాలో మారణకాండను విమర్శించినందుకు ఇజ్రాయిల్ పార్లమెంటులోని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు ఒఫెర్ కాసిఫ్‌ను 2023 అక్టోబర్ 18న 45 రోజుల పాటు సస్పెండ్ చేస్తూ పార్లమెంటరీ నైతిక నియమాల కమిటీ తీర్మానించింది. అయినప్పటికీ ఖాతరు చేయని ఒఫెర్ అంతర్జాతీయ కోర్టులో దక్షిణాఫ్రికా దాఖలు చేసిన కేసును సమర్ధిస్తూ ఒక పిటిషన్‌పై సంతకం చేశాడనే సాకు చూపి ఏకంగా పార్లమెంటు సభ్యత్వాన్నే రద్దు చేసేందుకు పూనుకున్నారు. దానిలో భాగంగా 85 మంది ఎంపీలతో తీర్మానాన్ని ప్రతిపాదించారు. దాన్ని పార్లమెంటరీ కమిటీ జనవరి 30న 14-2 ఓట్ల మెజారిటీతో ఆమోదించింది. దక్షిణాఫ్రికా చర్య కుట్ర అని ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని సమర్ధించటమేనని వర్ణించింది. ఫిబ్రవరి 19న పార్లమెంటులో ఓటింగ్ జరగ్గా అది వీగిపోయింది. నూట ఇరవై మంది సభ్యులకు గాను పదకొండు మంది వ్యతిరేకంగా, 24 మంది ఓటింగ్‌కు దూరంగా ఉండగా 85 మంది అనుకూలంగా ఓటు వేశారు. ఒక సభ్యుడిని తొలగించాలంటే 90 మంది మద్దతు అవసరం. దేశంలో ఎవరూ వ్యతిరేకంగా వుండ కూడదనే దుర్మార్గం తప్ప దీని వెనుక మరొకటి లేదు. పార్లమెంటులోని ఇతర వామపక్ష వాదులకూ ఇదే జరుగుతుందని హెచ్చరించటమే. ఆరు నెలల మారణకాండ తరువాత వెనక్కు తిరిగి చూసుకుంటే గాజా సర్వనాశనమైంది. అక్కడ బతికి ఉన్నవారు తిరిగి సాధారణ జీవితాలను ప్రారంభించే అవకాశం ఉంటుందా? ఇంకా ఎందరిని బలి తీసుకుంటారనే ప్రశ్నలకు ఇప్పటికైతే సమాధానాలు లేవు. రంజాన్ మాసం తరువాత మరింత పెద్ద ఎత్తున దాడులు జరిపేందుకు ఇజ్రాయిల్ సన్నాహాలు జరుపుతున్నట్లు వార్తలు. అది ఒక్క గాజాకే పరిమితం అవుతుందా లేక మొత్తం మధ్య ప్రాచ్య దేశాలకు విస్తరిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. గాజాలో మరణించిన వారందరూ హమాస్ సాయుధులే అన్నట్లుగా ప్రపంచాన్ని నమ్మించేందుకు ఇజ్రాయిల్ చూస్తున్నది. ఒప్పందం ప్రకారం కొందరు బందీలను విడిపించుకోవటం తప్ప హమాస్ వద్ద ఉన్న ఇతర బందీల జాడను కూడా తెలుసుకోలేకపోయింది. చీమ చిటుక్కుమన్నా కనుగొనే నిఘా వ్యవస్థను ఏమార్చి హమాస్ సాయుధులు సరిహద్దులోని ఇజ్రాయిల్ ప్రాంతంపై ఎలా దాడి చేశారన్నది ఇప్పటికీ వీడని రహస్యంగానే ఉండిపోయింది. దాడులు, హత్యాకాండతో పాలస్తీనియన్లను లొంగదీసుకోలేమని గ్రహించిన ఇజ్రాయిల్ వారిని రోగాలు, ఆకలితో మాడ్చి చంపేందుకు పూనుకున్నట్లు తాజా పరిణామాలు వెల్లడిస్తున్నాయి. గాజా మారణకాండను ఎలా ఆపాలన్న దానికంటే అది కొనసాగితే ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, ఈ ఏడాది జరగనున్న ఎన్నికల్లో జో బైడెన్ భవితవ్యం ఎలా ఉండనున్నదో అంటూ అనేక మంది విశ్లేషణల్లో నిమగమయ్యారంటే వారి చర్మం ఎంత మందంగా తయారైందో అర్ధం చేసుకోవచ్చు. కొందరైతే హమాస్ చేసిన దుర్మార్గాలంటూ ఇంకా చిలవలు పలవలుగా వర్ణిస్తూ గాజాలో జరుపుతున్న దారుణాలను తక్కువ చేసి చూపేందుకు చూస్తున్నారు. గాజా మారణకాండ నుంచి ప్రపంచ దృష్టిని మళ్లించేందుకు సామ్రాజ్యవాదం మార్గాలను వెతుకుతున్నది. మధ్యప్రాచ్యం, పశ్చిమాసియాకు వివాదాన్ని విస్తరించేందుకు అమెరికా చూస్తున్నది. ఇరాన్‌ను ఒంటరిపాటు చేసేందుకు దీర్ఘకాలంగా అనుసరిస్తున్న ఎత్తుగడలకు ఎదురుదెబ్బ తగిలింది. చైనా చొరవతో ఉప్పు నిప్పుగా ఉన్న సౌదీ అరేబియా-ఇరాన్ సాధారణ సంబంధాలను నెలకొల్పుకున్నాయి. సౌదీ-ఇజ్రాయిల్ మధ్య సయోధ్య కుదర్చాలని అమెరికా ఎంతగా చూసినా కుదరలేదు. పాలస్తీనా స్వతంత్ర దేశం ఏర్పడే వరకు సాధారణ సంబంధాలు కుదరవని సౌదీ స్పష్టం చేసింది. గాజాపై దాడులతో అది మరింత వెనక్కు పోయింది. కీలకమైన మధ్య ప్రాచ్య ప్రాంతాన్ని తన చేతుల్లో ఉంచుకోవాలన్న ప్రయత్నాన్ని అమెరికా కొన సాగిస్తూనే ఉంది. ఐరోపాలో రష్యాకు వ్యతిరేకంగా నాటో కూటమిని ఏర్పాటు చేసినట్లే ఇరాన్‌ను దెబ్బ తీసేందుకు అలాంటి మరో కూటమి ఏర్పాటు చేయాలని, దానిలో ఇజ్రాయిల్‌కు కీలక పాత్ర ఉండేట్లు చూడాలన్నది లక్ష్యం. అమెరికా, ఇజ్రాయిల్‌ను గట్టిగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసి కూడా సౌదీ అరేబియా నేతలు ఇరాన్‌తో సయోధ్య కుదుర్చుకోవటం అమెరికా ఊహించినట్లు కనపడదు. ఇరాన్‌కు మద్దతుగా చైనా, రష్యా నిలవటం మరొక కొత్త పరిణామం. ఉక్రెయిన్ వివాదం, గాజా మారణకాండ దాన్ని మరింత పటిష్టం చేసిందని చెప్పవచ్చు. కొందరైతే ఈ కూటమితో అమెరికా ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్నదనే వర్ణిస్తున్నారు.

# ఈద్-ఉల్-ఫితర్

ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన మాసం రంజాన్. రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం.. మళ్లీ నెలవంక రాకతోనే ముగుస్తుంది. రంజాన్ ముగింపులో భాగంగా 'ఈద్ ఉల్ ఫితర్' పండుగను నిర్వహిస్తారు. రంజాన్ నెలలో 29 లేదా 30వ రోజు ఆకాశంలో చంద్ర దర్శనం చేసుకుంటారు. మరుసటి రోజు ఈద్ జరుపు కుంటారు. నిజానికి ఈ రోజు 10 నెల షవ్వాల్ కు మొదటి రోజు. షవ్వాల్ నెలలో మొదటి రోజైన ఈద్-ఉల్-ఫితర్ నాడు ముస్లింలు ఉపవాసం చేయకూడ దనేది ఆచారం. ఇస్లామీయ దేశాలలో, ముస్లింల సముదాయాలలో అవలంబింప బడుతున్న కేలండర్ చంద్ర మాసాలపై ఆధారంగా గలది. దీన్ని 'తఖ్వీమ్-హిజ్రి-ఖమరి' అని కూడా అంటారు. ఈ కేలండర్ లో 12 చంద్ర మాసాలు, దాదాపు 354 దినాలు గలవు. హిజ్రీ శకానికి మూలం ముహమ్మద్ ప్రవక్త సంబంధిత హిజ్రా, హిజ్రాహ్ లేదా హిజ్రత్. మహమ్మదు ప్రవక్త , ఆయన అనుయాయులు మక్కా నుండి మదీనా కు క్రీ.శ. 622 లో వలస వెళ్ళారు. ఈ వలస వెళ్ళడాన్నే హిజ్రత్ అని అంటారు.

క్రీ. శ. 622. సెప్టెంబరు లో మహమ్మదు ప్రవక్త తమ అనుయాయులతో కలసి హిజ్రత్ (వలస) 'యస్రిబ్' నగరాన్ని చేరు కొన్నట్లు చెపుతారు. యస్రిబ్ నగరానికి మదీనా లేదా "మదీనతున్ - నబీ" లేదా నబీ (ప్రవక్త) యొక్క నగరంగా పేరు స్థిర పడింది. అలా ముస్లింల శకం హిజ్రీ ప్రారంభ మయినట్లు, ఉమర్ కాలంలో 638లో ఇస్లామీయ కేలండర్ ప్రారంభమయినట్లు చెపుతారు. మహమ్మదు ప్రవక్త వలస . క్రీ. శ.622 సెప్టెంబరు 9 నాడు మక్కానగరం లోని తమ ఇంటిని వదిలి, మక్కాకు దగ్గరలోని తూర్ గుహలో మూడు రోజులు గడిపి, 622న సెప్టెంబరు 23న మక్కా పొలిమేరలు దాటి, యస్రిబ్ ప్రాంతానికి పయనమైనారు. సెప్టెంబరు 20న మదీనా దగ్గరలోని "ఖుబా" ప్రాంతానికి చేరుకున్నారు ....24 సెప్టెంబరు 34న ఖుబా నుండి మదీనా ప్రయాణం సాగించి, శుక్రవారపు ప్రార్థనలు జరిపారు. 622 అక్టోబరు 4న మదీనా మొదటి దర్శనం జరిగినట్లు తెలుస్తోంది. హిజ్రీ ప్రారంభం మొహర్రం నెలలో కాకుండా, ఇస్లామీయ కేలండరు లోని మూడవనెల అయిన రబీఉల్ అవ్వల్ నెలలో హిజ్రత్ జరిగింది. అంటే హిజ్రీ శకం, హి.శ. 1 లోని మూడవ నెల అయిన రబీఉల్ అవ్వల్ 22 వ తేదీన ప్రారంభం అవుతుంది. ఇస్లాం క్యాలెండర్‌లోని హిజ్రీ నెల స్థానిక చంద్రోదయంపై ఆధారపడి వుండడంతో మతపెద్దలు నెలవంక కనిపించగానే ఈద్ ఉల్ ఫితర్ ప్రకటిస్తారు.

ఈద్ అసలు పేరు ఈద్-ఉల్-ఫితర్. ఫితర్ లేదా ఫిత్రా



పదానికి అర్థం... మానవునిలో గల ప్రాకృతిక ధర్మం ప్రాతిపదికగా తనతో పాటు ఇతరులకూ సంతోషాన్నివ్వడం. ఈ ధర్మం ప్రకారం భాగ్యము లేని పేద వారికి, ధన రూపేణా భాగ్యము కల్పించడం. ఈ ఫిత్రా రంజాన్ పండుగ సందర్భంగా, పేదలకు, అభాగ్యులకు ఇచ్చే దానం. ప్రతి ముస్లిం ఇవ్వవలసిన కనీస దానం. ఈ దానం, రంజాన్ పండుగకు మూడు రోజుల ముందు నుండి ఇవ్వవచ్చును. అలా ఇచ్చినపుడు, పేదలూ సంతోషంగా పండుగ చేసుకునే వాతావరణం ఏర్పడుతుంది. దేవుడి పట్ల కృతజ్ఞతగా ... పేదలకు దానం చేసే ఈవిధానంలో గోధుమలు గానీ , ఆహార ధాన్యాలను గానీ, ధనాన్ని గానీ పంచిపెడతారు. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేస్తారు. చంద్ర దర్శనానంతరం చిన్నవారు, పెద్దలకు నమస్కరిస్తారు, శుభాశీస్సులు పొందుతారు. పండుగ రోజున సాధారణంగా ఈద్ ముబారక్, ఈద్ సద్ అని శుభాకాంక్షలు ఒకరికొకరు చెప్పుకుంటారు. ఈద్ నాడు స్నానానంతరం నూతన వస్త్రాలను ధరిస్తారు. పురుషులు మసీదుకు, ఈద్గాహకు వెళ్ళి, చిన్న పెద్ద, ధనిక పేద, తరతమ భేదాలు లేక వరుసలో నిలబడి నమాజు పఠిస్తారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపు కుంటారు. ఇళ్ళలో పాయసం తదితర పిండి వంటలు భుజిస్తారు. స్నేహితులకు, బంధువులకు కట్న కానుకలను సమర్పించు కుంటారు. పేదలకు దానాలు చేసారు. రంజాన్ నెలలో చేసే దానాలను 'జకాత్' అంటారు. రంజాన్ మాసం భక్తి శ్రద్ధలకు, పవిత్రతకు, నియమాలకు ప్రతీక. ఏకాగ్రతతో ఆత్మసాక్షాత్కారార్థమై, పాపములు తొలుగుటకు, లౌకిక విషయాలను పక్కనపెట్టి, పారమార్థిక విషయాలపై దృష్టి సాధించేందుకు కఠోర నియమాలను పాటించాల్సి ఉంటుంది. రంజాన్ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్ష తో పాటు, నియమిత వేళలో భుజిస్తూ దీక్షను స్వీకరించేవారు దైవ భక్తి, ఆత్మ సంయమనంతో పాటు, ఆరోగ్య వంతులుగా ఉండగలరనేది నిర్వివాదాంశం. పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దానాలు, ధర్మాలు చేపడుతూ, నెల రోజులు దీక్షా దక్షులు అయిన ముస్లిం సోదరులు పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపు కునేందుకు ఉద్యుక్తులు అవుతున్నారు.

# పీడిత జన బాంధవుడు జ్యోతి రావు

భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ""గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ు 52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కున గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ



వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు. 1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించారు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు.

దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యావారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప


http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## తహసీల్దార్ కార్యాలయం రైతుల ఎదుట రైతుల ధర్నా





**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని రైతులు ధర్నా చేసి అధికారులకు వినతిపత్రాలు అందించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో అధికారుల సూచన మేరకు మెట్ట పంటలలో భాగంగా సన్ ఫ్లవర్ పంట పండించి పంట చేతికొచ్చి నెల రోజులు కావస్తున్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నచిన్న గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు కోటగిరి మండల కేంద్రంలో ఇంకా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ కోటగిరి తహసీల్దార్ కార్యక్రమం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ సునీత మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు లకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో రైతులు ఏడ్డేడి పోశెట్టి, మల్కొండ రెడ్డి, మామిడి శ్రీనివాస్,గోక శంకర్, పత్తి సాయిలు, లింగరాం, అశోక్, గజేందర్, రమేష్, సాయిలు,కాశీరాం,హన్మాండ్లు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తాం: ఏఓ శ్రీనివాస్ రావు**

రైతుల విన్నపానికి సానుకూలంగా స్పందించిన మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు వెంటనే కోటగిరి మండల కేంద్రంలో సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెసి ప్రతి గింజలు కొనుగోలు చేస్తమని రైతులకు హామీ ఇచ్చారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన: డీఏఓ వాజీద్ హుస్సేన్



**వాస్తవ నేస్తం,కోటగిరి:** రెండు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వర్షానికి సోంపూర్, టాక్లి, దోమలేడ్గే, సుంకిని గ్రామాలలో దెబ్బతిన్న పంటలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద నుండి వివరాలు సేకరించి తమ ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, ఏఈఓ సందీప్, రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశం



**వాస్తవ నేస్తంఏర్గట్ల:** మండలంలోని పన్నెండు అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల పరిధిలోని వీవోలతో మండల విద్యాధికారి ఆంధ్రయ్య మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుదవారం సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతలను గురించి ఏఈ నాగేశ్వర్ రావు వివరించారు. వీవోల సమన్వయంతో పనుల నిర్వహణను గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శివ చరణ్, ఏపీఎం శ్యామ్, మండల నోడల్ అధికారి ఆనంద్ రావు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మునీరొద్దీన్, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మంచితనానికి మతం అడ్డురాదు.. మతసామరస్యం ముఖ్యం

**- కాంగ్రెస్ నాయకుడు ముసుకు శ్రీనివాసరెడ్డి**



**వాస్తవ నేస్తం, అనంతగిరి:** మంచితనానికి మతం అడ్డురాదని మతసామరస్యమే ముఖ్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి శాంతినగర్ గ్రామంలో గునుకుల స్వరూపారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంచితనానికి మతం అడ్డురాదు అని , మత ప్రమేయం లేకుండా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలన్నారు. ఇఫ్తార్ విందు అనేది తరతరాలుగా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ భేదాభిప్రాయయాలను దూరం చేస్తుందన్నారు. కార్యక్రమం లో ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, కూరపాటి భూపతి,అఫ్జల్, రాఘవరెడ్డి, బుర్ర నర్సిరెడ్డి, కరిశ రాజు , సింగారెడ్డి అనిల్ రెడ్డి, సింగారెడ్డి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సమాచారం లేకుండా మార్చడం సరికాదు



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న పనిచేస్తున్న తనను కాదని వేరే వారిని బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించడం సరైంది కాదని జాడీ సుభాష్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మంగళవారం మండల అధ్యక్షుడిని మార్చడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న తనను కాదని పార్టీ కార్యకర్తలను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరేంది కాదన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గల వ్యక్తిగా బీజేపీ పార్టీ కట్టుబాట్లను అనుసరిస్తూ మండల అధ్యక్షునిగా, లింగాపూర్ గ్రామ సర్పంచ్ గా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కష్టపడ్డ తనకు ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## బీజేపీ అభ్యర్థుల 'స్క్రిప్టెడ్ స్పీచెస్'!



దేశంలోనే అతిపెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఈటల రాజేందర్ ను భారతీయ జనతా పార్టీ బరిలోకి దింపింది. వామపక్ష భావాజాలంతో విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఆయన.. టీఆర్ఎస్ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేశారు. కమలాపూర్, హుజూరాబాద్ ల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తదనంతర రాజకీయ పరిణామాలతో ఆయన బీజేపీ పార్టీలో చేరారు. మొదట్లో వామపక్ష భావాజాలం, రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న ఆయన.. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో చేస్తున్న ప్రచారంలో ఆయన చేస్తున్న ప్రసంగాలు చూసి రాజకీయ నాయకులే కాదు.. ఆయన సన్నిహితులు సైతం నోరెళ్లబెడుతున్నారు. తెలంగాణపై పూర్తి పట్టు, రాజకీయ అంశాలపై సమగ్ర అవగాహన, పార్టీల్లోని లోటుపాట్లు తెలిసిన ఆయన.. తన విజయభారాన్ని కేవలం మోడీపైనే వేసినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అతనే కాకుండా సికింద్రాబాద్ నుంచి బరిలో ఉన్న కిషన్ రెడ్డి, నిజామాబాద్ నుంచి బరిలో ఉన్న ధర్మపురి అర్వింద్, కరీంనగర్ నుంచి బరిలో ఉన్న బండి సంజయ్, మెదక్ నుంచి బరిలో ఉన్న రఘునందన్ రావు, మహబూబ్ నగర్ నుంచి బరిలో ఉన్న డీకే అరుణ ప్రసంగాలను వింటే కూడా అలాగే కనిపిస్తున్నది. స్థానిక సమస్యలను అసలు ప్రస్తావించకుండా, అభివృద్ధి గురించి చర్చించకుండా.. 'జమ్మూ కాశ్మీర్, బాంబు పేలుళ్లు, మందిర్-మస్జిద్, హిందూ-ముస్లిం' చుట్టే ప్రసంగాలు ఉంటుండడం గమనార్హం.

**మోడీ నామజపమే..**

దక్షిణాదిలో ఏ నినాదంతో వెళ్లాలో తెలియక కేవలం బీజేపీ అభ్యర్థులకు అర్థం కావడం లేదు. బీసీ, ఎస్సీ నినాదాలను ఎత్తుకున్నా వర్కవుట్ కాకపోవడంతో నేతలంతా రొడ్డకొట్టుడు విమర్శలు, మోడీ నామజపంపైనే ఆధారపడ్డారు. బాంబు పేలుళ్లు లేవని, మందిరం నిర్మించారని, ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపారంటూ చెప్పిన మాటలే మళ్లీ మళ్లీ చెబుతూ మనుషుల మెదళ్లలో చొప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో అనుసరించిన స్ట్రాటజీని దక్షిణాది రాష్ట్రాల్లో అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

**విద్వేషపూరిత ప్రసంగాలే..**

దేశంలో ద్వేషపూరిత ప్రసంగాలు పెరుగుతున్నాయని ఇండియా హేట్ ల్యాబ్ ఇటీవల స్పష్టం చేసింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 75 శాతం ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు చోటు చేసుకున్నాయని వెల్లడించింది. బీజేపీ నేతలతోపాటు వీహెచ్ పీ, బజరంగ్ దళ్ వంటి సంఘాల నేతలు వీటిని ఎక్కువగా చేస్తున్నట్లు పేర్కొన్నది. 2023లో ముస్లింలను టార్గెట్ చేస్తూ 668 ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు నమోదు కాగా, ఇందులో 498 ప్రసంగాలు బీజేపీ పాలిత, కేంద్ర పాలిత, ఢిల్లీలోనే జరిగినట్లు నిర్ధారించారు. వాటిలో 239 ప్రసంగాలు ముస్లింలపై ప్రత్యక్ష హింసాకాండను ప్రేరేపించేవిగా ఉన్నట్లు గుర్తించారు. 420 ప్రసంగాలు లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, హలాల్ జిహాద్, పాప్యులేషన్ జిహాద్ లకు సంబంధించినవిగా ఉన్నాయి. 169 ఘటనలు ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకున్నవి. ముఖ్యంగా ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. అత్యంత విద్వేష ప్రసంగాలు చేసిన ఎనిమిది మంది నేతల్లో నేతల్లో తెలంగాణకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఉండడం గమనార్హం.

**ఆ ఆరుగురి స్పీచెస్ వింటే..**

బీజేపీకి చెందిన ఆరుగురు కీలక నేతలు ఈ సారి పార్లమెంట్ బరిలో ఉన్నారు. ప్రతి రోజు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణకు వారివారి నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. టిఫిన్ బైఠక్, చాయ్ పే చర్చ, మార్నింగ్ వాక్, అల్పాహార విందు.. వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్తున్నారు. అయితే గత వారం రోజులుగా వారి ప్రసంగాలు వింటే.. సేమ్ టూ సేమ్ కనిపిస్తున్నాయి. కాపీ కొట్టినట్టే ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'అయోధ్యలో రామమందిర నిర్మాణం, గతంలో బాంబు పేలుళ్లు.. ఇప్పుడు ప్రశాంత వాతావరణం, రష్యా %--% ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపించిన మోడీ, జమ్మూకాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, మేకిన్ ఇండియా, లవ్ జిహాద్,' ఇవే అంశాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. దీంతో స్థానిక, రాష్ట్ర సమస్యల గురించి పట్టించుకోకుండా.. ఢిల్లీ హై కమాండ్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ నే వీరు చదువుతున్నట్టు అర్థమవుతున్నది.

**-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464**

## కలిసి పని చేస్తాం..లోక్ సభ స్థానం కైవసం చేసుకుంటాం: పోరెడ్డి శ్రీనివాస్




**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పోరెడ్డి శ్రీనివాస్ ను బిజెపి మాజీ మండల అధ్యక్షులు బత్తిని సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి పెరుగు సంతోష్ లు శాలువాతో సన్మానించారు. భారతీయ జనతా పార్టీ ప్రతీ వ్యక్తికి అవకాశం కల్పిస్తుందని పార్టీ నిర్ణయం ప్రకారం నూతన అధ్యక్షుడిని సహకరించి లోక్ సభ ఎన్నికలలో మండలం నుండి అధిక మెజారిటీ ని సాధిస్తామని బత్తిని సుధాకర్ పేర్కొన్నారు. అలాగే పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరినీ కలుపుకొని వెళ్తామని, మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళతామని, కలిసి పనిచేసి లోక్ సభ స్థానం గెలుస్తామని అన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ సాధించాలి: సాకటి దశరథ్



**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** లోక్ సభ ఎన్నికల్లో గోడం నగేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, మండలం నుండి మెజారిటీ యే లక్ష్యంగా పని చేయాలని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. బుధవారం మండలంలోని దేగమ గ్రామంలో పర్యటించిన ఆయన బీజేపీ బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పోరెడ్డి శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ లో ప్రతీ కార్యకర్తకు అవకాశాలు లభిస్తాయని ప్రతీ కార్యకర్త ఓపిక తో పనిచేయాలని, రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అందరికీ మంచిరోజులు వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెరుగు సంతోష్, బుతాయి సర్పంచ్ మారుతి, బిజెపి నాయకులు రజాక్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం'కు అరుదైన గౌరవం

**ఉగాది పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు**





**వాస్తవ నేస్తం, ఆదిలాబాద్:** జిల్లాలోని ఇచ్చోడ మండలంలోని అడేగామ(కే) గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, సంగెం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ కుమార్ సంగెం కు అరుదైన గౌరవం దక్కింది. ఉగాది పర్వదినం పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవ చేసిన ప్రముఖుల్ని హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా మేఘాసీటీ నావకళా వేదిక, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో ప్రత్యేక అతిథిగా న్యాయవాది సుధీర్ కుమార్ పాల్గొన్నారు. అవార్డుల ఎంపిక కమిటీలో సుధీర్ కుమార్ సభ్యులుగా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ, తెలంగాణ శశానమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ రావ్, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వాకులాభారణం కృష్ణ మోహన్, మల్లికార్జున్ రావ్ తదితరులు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు సుధీర్ కుమార్ సేవలను ప్రశంసించారు.

# రక్తదానం చేస్తే ఏం జరుగుతుంది?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో తగినంత బ్లడ్ లెవల్స్ ఉండాలి. వివిధ వ్యాధుల బారినుంచి మనల్ని మనం కాపాడుకోవడంలోనూ రక్తం కీలపాత్ర పోషిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడటం, రక్తహీనత ఏర్పడటం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేది బ్లడ్ మాత్రమే. అందుకే రక్త దానం ప్రాణ దానంతో సమానమని అంటుంటారు నిపుణులు. అయితే రక్తం ఎవరికి అవసరం? బ్లడ్ డొనేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడుతుంది తదితర విషయాలు తెలుసుకుందాం. ప్రతీ సంవత్సరం మనదేశంలో సుమారు 4 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 25 శాతం మంది పురుషులు, 57 శాతం మంది మహిళలు, 67 శాతం మంది పిల్లలు, 52 శాతం మంది గర్భవతులు రక్తహీనతతో బాధపడున్నారు. దాదాపు లక్షన్నర మంది ప్రమాదాల్లో గాయపడి చనిపోతున్నారు. గాయపడినప్పుడు అధిక రక్త స్రావం కావడంవల్లే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి పోవాలంటే వ్యక్తులుగా మనం నిర్వర్తించాల్సిన బాధ్యలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. అలాంటి వాటిలో ముఖ్యమైంది రక్త దానం చేయడం. కొందరు తమ శరీరం బలహీన పడుతుందని బ్లడ్ డొనేట్ చేయడానికి వెనుకాడుతుంటారు. కానీ ఇది కేవలం అపోహ మాత్రమే. బ్లడ్ డొనేషన్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బ్లడ్ డొనేషన్ వల్ల ఎటువంటి నష్టమూ ఉండదు. రక్తం ఇచ్చినవారి శరీరం బలహీన పడుతుందనేది కేవలం ఒక అపోహ మాత్రమే. పైగా రక్త దానం చేయడంవల్ల పాత రక్తకణాలు పోయి, కొత్త రక్తకణాలు ఏర్పడతాయి. దీనివల్ల శరీరంలో సహజంగానే కొత్త రక్తం ప్రొడ్యూస్ అవుతుంది. బాడీలో ఐరన్ లెవల్స్ అధికమైతే రక్తనాళాల్లో ఆటంకానికి దారితీయవచ్చు. ఇతర అనారోగ్యాలు కూడా ఏర్పడవచ్చు. అయితే రక్త దానం చేసేవారిలో ఈ సమస్య ఉండదు. పైగా ఐరన్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయని, గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెప్తున్నారు. బ్లడ్ డొనేట్ చేసినప్పుడు శరీరంలో కొత్త ప్లాస్మా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియవల్ల ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. వివిధ రకాల జబ్బులు, రోగాలు, అంటు వ్యాధులు రాకుండా కాపాడుతుంది. అంతేకాకుండా రక్తదానంవల్ల క్యాన్సర్ వచ్చే రిస్క్ కూడా తగ్గుతుందని నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అమెరికా నిపుణుల అధ్యయనంలో వెల్లడైంది.

# సపోటానా అని తీసిపారేకండి



ఎండలు దంచి కొడుతున్నాయి. బయట అడుగు పెట్టాలంటేనే వణుకు పుడుతోంది. ఒకవేళ అత్యవసరమైన పని ఉండి వెళ్తే.. గొంతు తడారి పోతోంది. ఇలాంటి సమయంలో ఎంత నీరు తాగినా ఉపయోగం ఉండదు. పైగా ఒంట్లో శక్తి కూడా తగ్గిపోతుంది. అలాంటప్పుడు శరీరానికి సత్వర శక్తి అవసరం. అన్నింటికీ మించి విటమిన్స్, మెండుగా కావాలి. అవన్నీ దండిగా లభించే పండు ఒకటుంది. దాని పేరే సపోటా. ఆఫ్రికన్ దేశాల నుంచి కొన్ని వందల సంవత్సరాల క్రితమే మన దేశంలోకి ప్రవేశించిన ఈ పండు కేవలం వేసవికాలంలోనే లభ్యమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్ల తోటలు విస్తారంగా సాగవుతున్నాయి. వేసవికాలంలో ఈ పండును తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందామా.. సపోటా రుచికి చాలా తీపిగా ఉంటుంది. ఇందులో ఉన్న గుజ్జు లో అనేక పోషకాలు ఉంటాయి.. ఫైబర్, విటమిన్ కే, పొటాషియం, కాల్షియం, కాపర్, మెగ్నీషియం, జింక్, ఫాస్పరస్, విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. సపోటాలో కాల్షియం, ఫాస్పరస్ దండిగా ఉంటాయి కాబట్టి.. ఇవి శరీరంలో ఎముకల దృఢత్వానికి సహకరిస్తాయి. ముఖ్యంగా ఆస్టియో పోరోసిస్ అనే వ్యాధి నుంచి దూరం చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి, కాపర్ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. వివిధ కాలాల్లో తలెత్తే వ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడతాయి. సపోటాలో మెగ్నీషియం, పొటాషియం రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. రక్తపోటును క్రమబద్ధీకరిస్తాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తాయి. సపోటాలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు నోరు, ఊపిరితిత్తులు, పెద్దపెగు క్యాన్సర్ లను నిరోధిస్తాయి. ఈ పండులో అధికంగా క్యాలరీలు ఉంటాయి. ఇవి శరీరానికి సత్వర శక్తినిస్తాయి. జీర్ణ క్రియను పెంపొందిస్తాయి. ఈ పండులో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. నేత్ర సంబంధిత వ్యాధులు దరి చేరకుండా కాపాడుతుంది. ఇందులో ఉండే "విటమిన్ ఈ" చర్మంలో తేమశాతం పడిపోకుండా కాపాడుతుంది. ముఖ్యంగా చర్మానికి సంబంధించి వచ్చే ఫ్రీ రాడికల్స్ వంటి వాటిని దూరం చేస్తుంది. యాంటీ ఏజింగ్ కాంపొండింగ్ గా పనిచేస్తుంది.

# ఈ పువ్వుతో షుగర్ క్షణాల్లో మాయం..



పూలు చాలా రకాలు ఉన్నాయి. తరచు పువ్వులు చూస్తుంటే మన మనసు ఎంతో సంతోషిస్తుంది. పువ్వులు చాలా అందంగా, ఔషధ గుణాలు కలిగి ఉంటాయి.చాలా పువ్వులు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. అటువంటి పువ్వులలో ఒకటి పనీర్ పువ్వు. అవును చదవడానికి వింతగా అనిపించే ఈ పువ్వు అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉందని నిరూపించబడింది. పనీర్ పువ్వు ముఖ్యంగా మధుమేహాన్ని నయం చేస్తుంది. పనీర్ పువ్వును పనీర్ దోడా అని కూడా అంటారు. దీని శాస్త్రీయ నామం ఔఖ్ఫ్షుఱఅఖు ఎశ్రుస్త్రబశ్రీఖఅం. ఇది సోలనేసి కుటుంబానికి చెందినది. సంస్కృతంలో ఈ పువ్వు పేరు ఋష్యగంధ. దీనికి పనీర్ బెడ్, ఇండియన్ రెన్నెట్, ఇండియన్ చీజ్ మేకర్ వంటి అనేక ఇతర పేర్లు కూడా ఉన్నాయి. ఈ పువ్వు భారతదేశం, దక్షిణ ఆసియాలోని అనేక దేశాలలో కనిపిస్తుంది. ఈ పువ్వు మొక్క గుబురుగా ఉంటుంది. ఇది చిన్న పువ్వులను కలిగి ఉంటుంది. ఈ పూలను ఔషధంగా ఉపయోగిస్తారు. పనీర్ పువ్వు ఓ మూలికలా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని ప్యాంక్రియాస్ బీటా కణాలను నయం చేస్తుంది. ప్యాంక్రియాస్ శరీరంలో ఇన్సులిన్ తయారు చేయడానికి పనిచేస్తుంది. బీటా కణాలు దెబ్బతినడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి ప్రక్రియ మందగిస్తుంది. అటువంటి పరిస్థితిలో పనీర్ పువ్వు బీటా కణాలను నయం చేస్తుంది. దీని కారణంగా శరీరంలో ఇన్సులిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. అలానే రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు 7 నుండి 8 పనీర్ పువ్వులను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టాలి. ఉదయం నిద్ర లేవగానే ఈ నీటిని కొద్దిగా వేడి చేయండి. ఈ నీటిని ఫిల్టర్ చేసి ఖాళీ కడుపుతో త్రాగాలి. మీరు ఈ ప్రక్రియను 6 నుండి 7 రోజులు నిరంతరంగా చేస్తే మీ రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. కావాలంటే పనీర్ పూల పొడిని కూడా వాడుకోవచ్చు. నీరు త్రాగిన ఒక గంట తర్వాత మాత్రమే ఆహారం తినండి. రక్తంలో చక్కెర స్థాయి సాధారణమైందని మీరు భావించినప్పుడు మీరు దానిని ఆపవచ్చు.

# అధిక ఉష్ణోగ్రతల నడుమ పనిచేసే గర్భిణులకు ప్రమాదమా!




ప్రపంచ పర్యావరణ వ్యవస్థలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గతంతో పోల్చితే భూగోళం వేడెక్కడం, అధిక ఉష్ణోగ్రతలు పెరగడంవల్ల ప్రజలు పలు రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉంటుంది. ఎండ వేడికి తట్టుకోలేక మనుషులే కాదు, వివిధ జీవాలు అవస్థలు పడుతుంటాయి. అయితే ఎండల్లో పనిచేయాల్సి రావడంవల్ల గర్భిణులైన శ్రామిక మహిళల్లో అబార్షన్ అయ్యే అవకాశం పెరుగుతుందని ఒక అధ్యయనం పేర్కొన్నది. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నడుమ వర్క్ చేసే గర్భిణులు అబార్షన్‌కు గురికావడం లేదా ప్రసవ సమయంలో బిడ్డను కోల్పోవడం వంటి ప్రాబ్లమ్స్ పెరుగుతున్నాయి. అయితే ఈ పరిస్థితి కేవలం ఉష్ణ మండల ప్రాంతాల్లో మాత్రమే కాకుండా, భారత్, బ్రిటన్ సహా యూరోపియన్ దేశాల్లోనూ ఉంటోంది. స్టడీలో భాగంగా యూకేకు చెందిన జార్జ్ ఇన్‌స్టిట్యూట్‌లోని గ్లోబల్ ఉమెన్స్ హెల్త్ వింగ్ నిపుణులు వివిధ దేశాల్లో అధిక ఉష్ణోగ్రతల మధ్య పనిచేసే మహిళల హెల్త్ డేటాను విశ్లేషించారు. ఎండాకాలంలో ఇటుక బట్టీలు, ఉప్పు తయారీ పరిశ్రమలు, వ్యవసాయ పనులు, పరిశ్రమల్లో అధిక ఉష్ణోగ్రతల నడుమ పనిచేయాల్సి రావడంవల్ల మహిళల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా గర్భిణులు నెలలు నిండకముందే ప్రసవించడం లేదా అబార్షన్లకు గురికావడం పెరుగుతోందని కనుగొన్నారు. ఎండ తీవ్రవ, వేడిగాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారితో పోల్చితే, సాధారణ వాతావరణం లేదా చల్లటి వాతావరణంలో పనిచేసే మహిళల్లో హెల్త్ ఇష్యూస్ చాలా తక్కువగా ఉంటున్నాయని నిపుణులు అంటున్నారు. హీట్‌వేవ్, హై టెంపరేచర్ మధ్య పనిచేయాల్సి రావడం కరాణంగా నెలలు నిండకముందే ప్రసవాలు, అబార్షన్లకు గురికావడం, డీహైడ్రేషన్ కేసులు పెరగడం వంటివి ఇప్పటికే 5 శాతం వరకు ఉంటున్నాయని, రాబోయే కాలంలో ప్రపంచ వ్యాప్తంగా 15 శాతం పెరిగే ప్రమాదం ఉందని రీసెర్చర్స్ అంటున్నారు. అలాగే శిశువులు, వృద్ధుల మరణాల సంఖ్య పెరగవచ్చని కూడా పేర్కొంటున్నారు.

# ఊబకాయ బాధితులు మహిళలే ఎక్కువ..



ఊబకాయం.. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పలువురిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో ఇదొకటి. మిగతా వారితో పోల్చితే అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడేవాళ్లల్లో డయాబెటిస్, కార్డియో వాస్క్యులర్ ఇష్యూస్, గుండె జబ్బులు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. అయితే ఇటీవల ఒబేసిటీ బాధితుల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా వందకోట్లు దాటిందని నివేదికలు పేర్కొంటుండగా, ఇందులో వయోజనులు, మహిళలే అధికంగా ఉన్నారు. ఒబేసిటీ కారణంగా వీరు రకరకాల అవస్థలు ఎదుర్కొంటున్నారు. బాధితుల్లో 80 శాతం వయోజనులే..లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో పబ్లిషైన ఒక అధ్యయనం ప్రకారం.. వరల్డ్ వైడ్‌గా స్థూలకాయంతో ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్న వంద కోట్లమందిలో 88 శాతం పెద్దలు కాగా, 15 కోట్ల 90 లక్షల మంది యోజనులు ఉంటున్నారు. అలాగే ఆయా ప్రాంతాలను పరిగణించినప్పుడు అమెరికన్ సమోవా ప్రాంతంలో ఒబేసిటీ సమస్యను ఎక్కువగా మహిళలు ఎదుర్కొంటున్నారు. ఇక పురుషుల విషయానికి వస్తే ఇక్కడి సమోవాతోపాటు నౌరులలో ఎక్కువగా ఈ ప్రాబ్లం ఫేస్ చేస్తున్నారు. ఇక్కడ 70 నుంచి 80 శాతం వరకు వయోజనులు ఊబకాయంతో బాధపడుతున్నారని నిపుణులు చెప్తున్నారు. ఇక భారత దేశం విషయానికి వస్తే ఇక్కడ స్త్రీలలో ఒబేసిటీ స్థానాన్ని పరిగణించినప్పుడు 19వ స్థానంలో, అలాగే పురుషులను పరిగణించినప్పుడు 21వ స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఒబేసిటీ పెరిగిపోవడం అనేది బాధితుల్లో ప్రాణాంతకంగా మారుతోంది. ముఖ్యంగా హార్ట్ ఇష్యూస్, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం అవుతోంది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అధిక బరువు, ఊబకాయం పెరగడానికి దారితీస్తున్నాయి. అలాగే కొందరిలో జన్యుపరంపరంగానూ ఈ సమస్య ఉంటోంది. ఆరోగ్య కరమైన ఆహార నియమాలు, వ్యాయామాలు, హెల్తీ లైఫ్ స్టైల్ అలవర్చుకోవడం కారణంగా ఈ సమస్యను అదుపులో పెట్టవచ్చని నిపుణులు చెప్తున్నారు.

# స్థానిక వార్తలు

## భాగ్యనగరానికి డేంజర్ బెల్స్



**హైదరాబాద్ :** వేసవి వచ్చేసింది. మార్చిలోనే మాడు పగిలేలా ఎండలు దంచికొట్టాయి. ఏప్రిల్‌లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సీయస్‌కుపైగా నమోదవుతున్నాయి. ఇంకా మే నెల మిగిలే ఉంది. రోహిణి కార్తెలో రోకళ్లు పగిలేలా ఎండలు కొట్టడం ఖాయం. మరోవైపు వాతావరణ శాఖ ఇప్పటికే ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తోంది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో అన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ క్రమంలో భాగ్యనగరానికి బిగ్ అలర్ట్ తెరపైకి వచ్చింది.హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పేలా లేవు అన్న అంశం తాజాగా తెరపైకి వచ్చింది. ఇప్పటికే బెంగళూరు నీటి ఎద్దడితో అల్లాడుతోంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఇటీవల వెల్లడించిన ఓ అధ్యయనంలో కాంక్రీట్ నిర్మాణాలు పది రెట్లు పెరగడం కారణంగా భూగర్భ నీటిమట్టాలు 79 శాతం తగ్గుముఖం పట్టాయని తెలిపింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పరిస్థితి ఏమిటి అన్న చర్చ జరుగుతోంది.బెంగళూరు పట్టణ విస్తరణ 1973లో 8 శాతం ఉండగా, 2023 నాటికి 93.3 శాతానికి పెరిగింది. ఈమేరకు నీటి వనరులు పెరగలేదు. పట్టణ విస్తరణ పెరగడానికి, నీటి మట్టాలు తగ్గడానికి బలమైన సంబంధం ఉందని అధ్యయనం తెలిపింది. పట్టణం అంతా కాంక్రీట్ జంగిల్ కావడంతో నీరు ఇంకే అవకాశం లేక భూగర్భ జలాలు క్రమంగా పడిపోతూ వచ్చాయని వెల్లడించింది.ఇప్పుడు హైదరాబాద్‌ను ఈ నివేదిక భయపెడుతోంది. వాస్తవానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రికార్డుల ప్రకారం హైదరాబాద్‌లో 185 నోటిఫైడ్ నీటి కుంటలు ఉన్నాయి. అయితే వీటిలో ఎక్కువ శాతం కలుషితం అవగా 20 వనరులు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో హైదరాబాద్‌కు కూడా నీటి సమస్య తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోటిన్నర జనాభా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మహానగరానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, సింగూర్, మంజీరా, కృష్ణా 1,2, 3, గోదావరి ఫేజ్ -1 నుంచి నీటి సరఫరా జరుగుతుందని జలమండలి అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని కోర్ సిటీ ఉఊఓఅ 1098 ఓఒఆ, ాఖీఖీ ఏరియాల్లో 270ఓఒఆ, మిషన్ భగీరథ 150 ఓఒఆ సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 4.12శాతం నీటి సరఫరాకు డిమాండ్ పెరిగిందన్నారు అధికారులు. హైదరాబాద్ మహానగరంలో నీటి సమస్యపై 1700 ప్రాంతాలు, 37వేల ఇండ్లలో సర్వే చేయించిన వాటర్ బోర్డు, డిమాండ్‌కు కారణం గ్రౌండ్ వాటర్ తగ్గడమే అని తేల్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు వస్తాయనే ఇంకుడుగుంతలు లేని వాళ్ళు ఖచ్చితంగా ఏర్పాటు చేసేలా ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 37 మందికి నోటీసులు కూడా జీహెచ్ఎంసీ నుంచి ఇచ్చినట్లు వివరించారు.నగరంలో వాటర్ సమస్య ఉన్నప్పటికీ గత ఏడాది మార్చి నెలలో 21వేల మంది కస్టమర్స్ వాటర్ ట్యాంకర్లు అడిగితే, ఇప్పుడు 31వేల ట్యాంకర్లకు డిమాండ్ పెరిగినట్లు తెలిపారు. మహానగర వ్యాప్తంగా 78 పిల్లింగ్ స్టేషన్లు ఉంటే 700 ట్యాంకర్లు 24 గంటల పాటు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇక, రాబోయే రోజుల్లో డిమాండ్ మరింత పెరిగేటువంటి అవకాశం ఉన్నది. ఇప్పుడు ఒక నెల రోజుల్లో 1,50,000 ట్రిప్పులు నీళ్లను అందిస్తుంటే, మేలో రెండు లక్షల 50 వేలు, జూన్ జూలైలో మూడు లక్షల వారికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందని వాటర్ బోర్డు అంచనా వేస్తోంది. వీటన్నిటిని తట్టుకోవాలంటే ఇప్పుడున్న ట్యాంకర్లతో పాటు మరొక 300 ట్యాంకర్లను సైతం పెంచాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే 300 మంది డ్రైవర్లను సైతం తీసుకున్నామని, రెండు వందల మంది వరకు రిపోర్ట్ కూడా చేశారని వివరించారు.ఇక డొమెస్టిక్‌తో పాటు బేవరేజ్‌కు సైతం నీటిని సరఫరా చేస్తున్నామని బేవరేజ్ కంపెనీలు వాటర్ బోర్డ్‌కు ఎంతో ముఖ్యమైనదని ఎలాంటి పరిస్థితులు వచ్చిన బేవరేజ్ కు వాటర్ ను ఆపే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్. డొమెస్టిక్ కంటే బేవరేజ్ నుంచే దాదాపు కేవలం 40 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. అయితే నగరానికి సరిపడేంత నీటి లభ్యత ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు చేర్చేందుకు కావలసిన ట్యాంకర్లు ఎక్విప్మెంట్ మ్యాన్ పవర్ మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదని, వాటన్నిటిని వచ్చే వారం పది రోజుల్లోనే సెట్ రైట్ చేస్తామన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు అన్ని వస్తువులు కల్పిస్తామని అన్నారు దానికిషోర్.ప్రస్తుతానికి గ్రేటర్ హైదరాబాద్‌లో 2వేల ఓఒఆ వాటర్ ను సప్లై చేస్తున్నామని భవిష్యత్తులో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామంటున్నారు. సోషల్ బిల్డప్ చేయడమే కాకుండా? ఎమర్జెన్సీ పంపింకు సైతం ఏర్పాటు చేశామని జల మండలి అధికారులు తెలిపారు. నగర ప్రజలకు బెంగళూరు తరహా ఇబ్బందులు రావని రాబోవని పేర్కొన్నారు. కానీ అధికారుల ఏర్పాట్లు ఒకవైపు, గ్రౌండ్ లెవెల్ లో డిమాండ్ మరోవైపు చూస్తుంటే కచ్చితంగా రాబోయే రోజుల్లో నీటి కటకట తప్పే విధంగా లేదు అన్నట్లుగానే అనిపిస్తుంది. కానీ అధికారులు మాత్రం ధీమాతో ఉన్నారు. చూడాలి మరీ రాబోయే రెండు నెలల కాలాన్ని అధికారులు ఎలా హ్యాండిల్ చేస్తారో..!ఇప్పటికే సిటీ ఔట్‌కట్స్‌లో తీవ్ర నీటి సమస్య మొదలైంది. ఈ నేపథ్యంలో? ఇప్పటికైనా వర్షపునీరు భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. 200 చదరపు మీటర్ల కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీటి గుంతలు ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు. లేదంటే హైదరాబాద్ కూడా త్వరలోనే మరో బెంగళూరు అవుతుందని హెచ్చరిస్తున్నారు.

## సామాజిక సేవ అభినందనీయం

అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**పెద్దపల్లి :** సామాజిక సేవలో పాలుపంచుకోవడం అభినందనీయమని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి రెసిడెంట్స్ టీచర్స్ ఆధ్వర్యంలో పెద్దపల్లి అయ్యప్ప టెంపుల్ వద్ద మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రారంభించారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా ఉగాది పచ్చడి, భక్ష్యాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరూ వారి వారి సంఘాలకు అతీతంగా ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గాన్ని, అసోసియేషన్ సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వి. హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, కర్రే ప్రవీణ్, కనకయ్య, కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, మెతుకు తిరుపతి, కర్నె రాజు, ఫణిందర్, సలహాదారులు చాట్ల ఆగయ్య, సీనియర్ సభ్యులు రాంరెడ్డి, జీవన్ రాజు, అల్లేంకి సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, తాళ్ల నరేందర్, ఆరెపల్లి కుమారస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న స్వాతంత్ర ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్





### గ్రామ గ్రామాన గడపగడపకు తిరుగుతూ ఓటు అభ్యర్ధన

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో ఆదిలాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేయనున్న స్వతంత్ర ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా ప్రచారం చేస్తూ ప్రతి గ్రామానికి తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. బుధవారం భైంసా మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ..గతంలో ఎంతోమంది నాయకులు గెలిచినా కూడా ఇక్కడి సమస్యలపై కనీసం ప్రాజెక్టు రిపోర్ట్ తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించలేదని అన్నారు. ప్రస్తుతం బీజేపీ పార్టీ నుండి ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థి బోథ్ నియోజకవర్గాన్ని కొన్ని సంవత్సరాల పాటు పాలించిన ఇంకా అతని సొంత మండలంలో రోడ్డు లేని గ్రామాలు ఉన్నాయని, ఇప్పటికీ అక్కడి ప్రజలు ఎన్నికల సమయంలో నిరసన తెలుపుతూ ఉంటారని అన్నారు. అనేక సార్లు అవకాశం ఇచ్చిన కూడా సొంత మండలంలోని గ్రామాలు అభివృద్ధి చేయని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఇప్పుడు గెలిస్తే ఏం చేస్తాడని, ఇంకా ఐదేళ్లు వృధా చేసుకోకుండా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ధర్మ రక్షణ తో పాటు ధర్మాన్ని ఆచరించే ప్రజల అభివృద్ధి కూడా ముఖ్యమని అన్నారు. ప్రతి గ్రామంలోని దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. రోడ్ల సౌకర్యం, నీటి సౌకర్యం అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించేందుకు ఫ్యాక్టరీలు తీసుకొస్తానని అన్నారు. హైదరాబాద్ కు కేవలం 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న మన దగ్గర కంపెనీలను ఎందుకు ఇక్కడి ప్రాంతాల్లో నెలకొల్పలేదని ప్రశ్నించారు. యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని అన్నారు.

ప్రస్తుత బీజేపీ అభ్యర్థి బిఆర్ఎస్'లో ఎంపీగా ఉన్నపుడు ఎందుకు అభివృద్ధి సాధ్యం కాలేదని ప్రశ్నించారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి ఋణం తీర్చుకుంటానని అన్నారు. ధర్మానికి వ్యతిరేకంగా ఓటు వేసిన వారికి ఎలా ఓటు వేస్తారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న సుభాష్ రాథోడ్ కు భారీ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, దత్త, హారన్ మారుతి, శేష్ రావ్, కుంబేవాడ్ బాల, పవర్ సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్సు పథకంతో 1,177 కోట్లు ఆదా



**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఫ్రీ బస్సు పథకం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం పట్ల మహిళల్లో పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. అయితే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమై కుటుంబాల ఆదాయానికి ఊతమిచ్చింది. గత ఏడాది డిసెంబర్ 9న ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఏప్రిల్ 7 వరకు కేవలం నాలుగు నెలల్లోనే మహిళలు రూ.1,177 కోట్ల విలువైన ఉచిత ప్రయాణాన్ని పొందారు. అంటే బస్ టికెట్లు, పాసుల కొనుగోలుకు మహిళలు ఖర్చు చేసిన మొత్తం రూ.1,177 కోట్లు ఆదా అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి, భద్రాద్రి, కొండగట్టు తదితర ప్రసిద్ధ దేవాలయాలను సందర్శించడానికి మహిళలు పెద్ద సంఖ్యలో ఉచిత బస్సు సర్వీసులను ఉపయోగించుకోవడంతో ఆలయాలకు ఆదాయం పెరిగింది. ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిన గత డిసెంబర్ నుంచి ఆలయాల హుండీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి.మొదట్లో రోజుకు సగటున 14 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. ఆ తర్వాత లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరగడంతో రోజుకు సగటున 29.67 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారు. హైదరాబాద్ లో రోజుకు సగటున ఆరు లక్షల మంది మహిళలు ఉచిత సిటీ బస్సు సర్వీసులను వినియోగించుకుంటున్నారు.ఏప్రిల్ 7న మహిళలకు రూ.1,177 కోట్ల విలువైన జీరో టికెట్లను ఆర్టీసీ జారీ చేసింది. గతంలో నగరంలో మహిళలు బస్ పాస్ లు, టికెట్ ఛార్జీల రూపంలో ప్రయాణ ఖర్చుల కోసం నెలకు రూ.1,500 ఖర్చు చేసేవారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల మహిళలకు ఈ మేరకు ఆదా అయింది. తాము అధికారంలోకి వస్తే మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఇస్తామని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# ఖమ్మం కాంగ్రెస్‌పై ఉత్కంఠ



**ఖమ్మం :** గత శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు దక్షిణ తెలంగాణ గట్టి దెబ్బ తీసింది. ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో బీఆర్ఎస్ 36 సీట్లలో కేవలం 4 సీట్లు మాత్రమే గెలిచింది. మహబూబ్ నగర్ జిల్లాలో 14 సీట్లలో కాంగ్రెస్ 12 సీట్లు గెలవగా, బీఆర్ఎస్ కేవలం రెండు సీట్లు మాత్రమే గెలిచింది. గద్వాల నుంచి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ నుంచి విజయుడు మాత్రమే కారు పార్టీ నుంచి గెలిచారు. నల్గొండ జిల్లాలో 12 సీట్లకు ఒక్క సూర్యపేట నుంచి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గెలిచారు. 11 సీట్లు హస్తం కైవసం చేసుకుంది. ఖమ్మం జిల్లాలో పది సీట్లకు 8 కాంగ్రెస్ కైవసం చేసుకోగా, సీపీఐ కొత్తగూడెంలో గెలిచింది. భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు కారు గుర్తుపై గెలిచారు. ఇటీవలే తెల్లం వెంకట్రావు హస్తం గూటికి చెరారు. గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుంచి అసెంబ్లీకి కారు గుర్తుపై ఏ ఒక్క ఎమ్మెల్యేని గెలవనివ్వబోమని వార్నింగ్ ఇచ్చిన ఆ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పంతాన్ని ఇలా నెగ్గించుకున్నారు.2018 ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. పొంగులేటి అనుచరుడిగా తెల్లం వెంకట్రావుకు ముద్ర పడింది. బీఆర్ఎస్‌తో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పొసగక పోవడంతో ఆయన అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ సమక్షంలో కారు దిగి హస్తం గూటికి చేరారు. పొంగలేటితో పాటు తెల్లం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే కాంగ్రెస్ నుంచి భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు టికెట్ ఖరారు అవడంతో తిరిగి నెల రోజుల లోపే తెల్లం మళ్లీ కారెక్కారు. బీఆర్ఎస్ తరపున పోటీ చేసి 2024 ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో గెలిచి కారు పార్టీ పరువు కాపాడారు. కాంగ్రెస్ అధికార పీఠం దక్కించుకోవడంతో, పొంగులేటి అనుచరుడిగా ముద్ర ఉండటంతో ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఊహాగానాలు సాగాయి. దానికి అనుగుణంగానే. అప్పటి నుంచి తెల్లం వెంకట్రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి, భట్టి విక్రమార్క,తుమ్మలతో సన్నిహిత సంబంధాలు నెరిపారు. ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డితో కుటుంబంతో కలిశారు. అయినా బీఆర్ఎస్ వీడేది లేదని చెబుతూనే, గులాబీ పార్టీ కార్యక్రమాలకు దూరం ఉన్నారు. మెడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరూ హజరైనా తెల్లం డుమ్మా కొట్టారు. బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశాలకు హజరు కాలేదు. చివరకు తుక్కుగూడాలో జరిగిన కాంగ్రెస్ జన జాతర సమావేశంలో పాల్గొన్నారు. ఆ మరుసటి రోజే ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు .2019 ఎన్నికల్లో ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి నామానాగేశ్వర రావు ఇక్కడి నుంచి గెలిచారు. ఇప్పుడు మాత్రం బీఅర్ఎస్‌కు ఇక్కడ గెలవడం కష్టమే అని చెప్పాలి. 2014లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం స్థానం నుంచి జలగం వెంకట్రావు ఒక్కరే బీఆర్ఎస్ నుంచి గెలిచారు. 2018 ఎన్నికల్లోనూ ఖమ్మం శాసన సభ స్థానం నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ గెలుపొందారు. అయితే ఈసారి ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఏడు స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్ గెలవగా, కాంగ్రెస్ మిత్ర పక్షమైన సీపీఐ మరో స్థానంలో గెలిచింది. ఈ పరిస్థితుల్లో ఈ దఫా బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర్‌రావు గెలుపు ఏదో అద్భుతం జరిగితే తప్ప అంత ఈజీ కాదన్న అభిప్రాయం సర్వత్రా నెలకొంది. గత శాసన సభ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానం పరిధిలో వచ్చిన ఓట్లు చూస్తే.. బీఆర్ఎస్ కన్నా కాంగ్రెస్ 2.70 లక్షల మెజార్టీని గత శాసన సభ ఎన్నికల్లో సాధించింది. ఇది తప్పనిసరిగా గెలిచే సీటు కావడంతో జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ కుటుంబ సభ్యులకు టికెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వీరిలో ఒకరి కుటుంబ సభ్యుడికి టికెట్ ఇస్తే మిగతా ఇద్దరు ముఖ్య నేతలు సహకరిస్తారా లేదా అనే డౌట్ కాంగ్రెస్ అధినాయకత్వంలో ఉంది. వీరు ముగ్గురిని కాదని వేరే వ్యక్తికి ఇస్తే.. గత శాసన సభ ఎన్నికల్లో కలిసి పని చేసినంత తీవ్రతతో కాంగ్రెస్ గెలుపునకు ఈ ముగ్గురు సీనియర్లు పని చేస్తారా లేదా అనే చర్చ నడుస్తోంది. ఖమ్మం టికెట్ ఆశిస్తున్న నేపథ్యంలో వీరి మధ్య విబేధాలు తమను గట్టెక్కిస్తాయా అన్న ఆశలో గులాబీ నేతలు ఉన్నారు. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమని ఓడలు బండ్లవుతాయి..బండ్లు ఓడలవడం చూశామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖమ్మం పార్లమెంట్ సీటు ఎవరి ఖాతాలో పడుతుందో.... కాంగ్రెస్ నుండి ఎవరికి టికెట్ దక్కుతుందో... హస్తం నేతల మధ్య సఖ్యత ఉంటుందా.. ఎన్నికల్లో విభేదాలు గెలుపును తారుమారు చేస్తాయో అనేది మాత్రం వేచి చూడాల్సిందే.



# అదే స్టైల్.. అదే మ్యానరిజం..

## ట్రెండింగ్‌లో మెగాస్టార్ చిరంజీవి స్టిల్స్

టాలీవుడ్ నుంచి హీరోగా కెరీర్ మొదలుపెట్టి ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ స్టార్ హీరోగా మారిన సెల్ఫ్‌మేడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు మెగాస్టార్ చిరంజీవి తన మెస్మరైజింగ్ లుక్, యాక్టింగ్, డ్యాన్స్, కామిక్ స్టైల్‌తో మూవీ లవర్స్, అభిమానులను అలరిస్తూ నాలుగు దశాబ్దాలుగా వినోదాన్ని అందిస్తున్నాడు. చిరంజీవి ఆరు పదుల వయస్సు దాటినా ఆ ఛాయలేమి కనిపించుకుండా అదే స్టైల్, మ్యానరిజంతో అభిమానులను ఫిదా చేస్తున్నాడు. చిరు ప్రస్తుతం బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర ఎ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాలో చిరు ఏ లుక్‌లో కనిపించబోతున్నాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు నెటిజన్లు, ఫ్యాన్స్. తాజాగా విశ్వంభరలో చిరు లుక్‌కు సంబంధించి నెట్టింట కొన్ని ఫొటోలు చక్కర్లు కొడుతూ వారిలో సూపర్ జోష్ నింపుతున్నాయి. నటుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ విశ్వంభర సెట్స్‌లో చిరంజీవిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ విజువల్స్‌లో చిరు బ్లాక్ గూగుల్స్ పెట్టుకొని సూపర్ స్టైలిష్‌గా.. అదే స్టైల్ అదే మ్యానరిజంతో కనిపిస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. కుర్ర హీరోలకు గట్టిపోటీనిచ్చేలా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. విశ్వంభరలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన విశ్వంభర కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఇక టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.



# లవ్ గురు ప్రేమించడం నేర్పిస్తుంది

విజయ్ ఆంటోని, మృణాళినీ రవి హీరో హీరోయిన్లుగా వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'లవ్ గురు'. మీరా విజయ్ ఆంటోని సమర్పణలో విజయ్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఈ 11న రిలీజ్ చేస్తోంది. ఈ సందర్భంగా విజయ్ ఆంటోని మాట్లాడుతూ– "ఈ కథలో తనంటే ఇష్టం లేని అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు ఓ అబ్బాయి. పెళ్లి తర్వాత తనను అర్థం చేసుకుంటుందని భావిస్తాడు. కానీ పెళ్లి తర్వాత కూడా ఆ అబ్బాయిపై ఆ అమ్మాయికి ఇష్టం ఏర్పడదు. అప్పుడు ఆ అబ్బాయి ఏం చేస్తాడు? ఆ అమ్మాయి ప్రేమను ఎలా గెలుచుకోవాలనుకుంటాడు? అన్నదే ఈ చిత్రకథ. ఈ సినిమాలో ఓ ఎమోషనల్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కూడా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు ప్రేమించడం ఎలాగో నేర్పిస్తుంది. 'లవ్ గురు' సినిమా కోసం మైత్రీతో అసోసియేట్ కావడం సంతోషంగా ఉంది. ఇక మా ప్రొడక్షన్‌లో మూడు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. నా దర్శకత్వంలోనే 'బిచ్చగాడు 3' ఉంటుంది. 2026 సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నాం" అని చెప్పుకొచ్చారు.



# తగ్గేదేలే అంటోన్న శర్వానంద్

టాలీవుడ్ యు హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే శ్రీరామ్ ఆదిత్య డైరెక్షన్‌లో మనమే చిత్రంలో నటిస్తున్నాడు. శర్వా35గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. శర్వానంద్ మరోవైపు శర్వా36,శర్వా37 సినిమాలకు కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. మూడు ప్రాజెక్టులు సెట్స్‌పై ఉండగానే శర్వానంద్ కొత్త సినిమాకు సంబంధించిన మరో వార్త నెట్టింట టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. The Ghazi Attack ఫేం సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో శర్వానంద్ కొత్త సినిమా ఉండబోతుందని ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. సంకల్ప్ రెడ్డి డైరెక్ట్ చేసిన IB 71 బాక్సాఫీస్ వద్ద ఫెయిల్యూర్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో సంకల్ప్ రెడ్డితో శర్వానంద్ సినిమా చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రేజీ ప్రాజెక్టు గురించి రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందట. మరి ఈ ఇద్దరి కాంబోలో ఎలాంటి సినిమా ఉండబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇక అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న శర్వా36లో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది..అంటూ శర్వా36 అప్‌డేట్ ఇచ్చి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతున్నారు. మరోవైపు శర్వా37 చిత్రాన్ని సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి. అద్భుతమైన ఫన్ రైడ్.. అంటూ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ షేర్ చేసిన లుక్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది.

# వనవాసం పూర్తి చేసుకుని తిరిగి వచ్చా



దక్షిణాదిలో స్టార్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. గతేడాది దసరా మూవీతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కెరీర్ ప్రారంభంలోనే జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్న కీర్తి తన శక్తికి మించిన పాత్రల్లోనూ నటించి మెప్పించింది.మహానటిగా అభిమానుల గుండెల్లో తన పేరును లిఖించుకుంది. తెలుగు, తమిళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటిస్తూ తాజాగా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ చేతి నిండా చిత్రాలతో బిజీగా ఉన్నారు.అంతే కాకుండా ఇప్పుడు ఓటీటీ ప్రపంచంలోకి కూడా అడుగుపెట్టారు. తాజాగా అక్కా అనే వెబ్ సిరీస్‌లో నటి రాధిక ఆప్టేతో కలిసి నటించారు. ధనరాజ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ షూటింగ్ కోసం కేరళలో మకాం పెట్టిన కీర్తి సురేష్ తాజాగా తన ఇన్‌స్ట్రాగామ్‌లో పంచుకున్నారు. దాదాపు 40 రోజులు వనవాసం పూర్తి చేసి ఇప్పుడే సోషల్ మీడియాలోకి తిరిగివచ్చానని రాసుకొచ్చారు. అక్కా వెబ్ సిరీస్‌లో నటించడం చాలా సంతోషంగా ఉన్నారు. ఈ షెడ్యూల్‌ని ముగించుకుని ఇంటికి తిరిగిరావడం సరి కొత్త అనుభూతిగా ఉందని పేర్కొన్నారు. ఇకపై ఇతర మూవీ షూటింగ్‌లకు హాజరవుతానని తెలిపారు. కాగా.. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తమిళంలో రఘు తాత, రివాల్వర్ రీటా, కన్నివెడీ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు ఉమెన్ సెంట్రిక్ కథా చిత్రాలు కావడం విశేషం.

# ఆ హీరోతో నటించడానికి.. ఏదైనా వదులుకుంటా



సౌత్ ఇండస్ట్రీలో సీనియర్ హీరోయిన్గా గుర్తింపును సంపాదించుకున్న ప్రియమణి గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. టాలీవుడ్ లో ఇప్పటికే స్టార్ హీరోయిన్ గా హవా నడిపించిన ప్రియమణి..దాదాపు దశాబ్ద కాలం పాటు అగ్రతారగా కొనసాగింది. అయితే ఇండస్ట్రీలో ఉన్న సీనియర్ హీరోల నుంచి యంగ్ హీరోల వరకు అందరి సరసన జోడి కట్టి ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కేవలం తెలుగులో మాత్రమే కాదు తమిళ కన్నడ భాషలో కూడా నటించి అక్కడ అభిమానులను సంపాదించుకుంది. ఇక తర్వాత కాలంలో పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. అయితే ఎన్నో రోజుల తర్వాత ఈటీవీలో ప్రసారమైన ఢీ అనే డాన్స్ షోలో ప్రత్యక్షమైన ప్రియమణి మరోసారి దర్శక నిర్మాతలు చూపును ఆకట్టుకుంది. దీంతో ఇక వరుసగా అవకాశాలు రావడం మొదలయ్యాయి. ఇక ప్రస్తుతం ఒకవైపు సినిమాలు చేస్తూనే ఇంకోవైపు అటు వెబ్ సిరీస్ లు కూడా చేస్తూ బిజీ బిజీగా గడుపుతుంది ప్రియమణి. ఇక ఎన్నో చాలెంజింగ్ రోల్స్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ప్రియమణి నటించిన మైదాన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ. ఇటీవలే ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియమణి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ బాద్షా షారుక్ ఖాన్ తో నటించేందుకు ఏదైనా వదులుకోవడానికి తన సిద్ధంగా ఉన్నాను అంటూ ప్రియమని చెప్పుకొచ్చింది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com